www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శుక్రవారం 28- 3- 2025 | సంపుటి : 21 | సంచిక : 191 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


TV3 CHANNEL

**బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు**

తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ



2

# జగన్ నిర్లక్ష్యంతోనే పోలవరం ఆలస్యం

## 2027 నాటికి పోలవరం పూర్తి

- నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం
- ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు
- కూటమి అధికారంలోకి వచ్చాక 829 కోట్లు జమ

- పోలవరం నిర్వాసితులతో సిఎం
- పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక







గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. 2019లో తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంకి ఏపీ సీఎం చంద్రబాబు చేరుకుని ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో 33సార్లు పోలవరం వచ్చి ప్రాజెక్టు పూర్తి చేయడం, పునరావాస కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు.

-పోలవరం, (నినాదం

పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. నిర్వాసితులకు రూ. 10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది.. టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2020 కంతా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కూడా పెరిగింది.. పోలవరం కోసం తెలంగాణలో ఉన్న 7 మండలాలను ఏపీలో విలీనం చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత జగన్ పాలనలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకు పోయింది.. జగన్ సర్కార్ నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ప్రజాధానం వృథా అయిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అలాగే, గత ప్రభుత్వంలో పోలవరానికి వచ్చిన డబ్బులు దారి మళ్లించారు.. దాని వల్ల నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డారు.. 2027నాటికి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించడమే లక్ష్యంగా పెట్టు-కున్నాం.. పునరావాసం పూర్తయ్యాకనే.. ప్రాజెక్టు నీళ్లు వదిలి పెడతాం.. నిర్వాసితుల ఆదాయం పెరిగే మార్గాలను కూడా కల్పిస్తామ న్నారు. నిర్వాసితులు ఇతరుల మాటలు విని మోసపోవద్దు అని సూచించారు. అన్ని డాక్యు మెంట్లు- సరిగ్గా ఉంటేనే కేంద్రం పునరావాసం నిధులు ఇస్తుంది.. దళారులు, మధ్యవర్తులు, దొంగలు లేకుండా నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని చంద్రబాబు వెల్లడించారు. పోలవరం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. ఇక, ఈ సంద ర్భంగా పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు- చేసిన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. గత కొన్నేళ్లగా ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోలవరం నిర్వాసితులు వివరించారు. అయితే, వరదల సమయంలో ఇల్లు ఖాళీ చేసిన వారిని నాన్ రెసిడెంట్ గా చూపించి పరిహారం ఇవ్వలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి పోలవరం నిర్వాసితులు తెలియజేశారు. గత ప్రభుత్వ హయంలో నిర్వాసితులను తెలంగాణలో కలపాలని రోడ్డెక్కినట్టు గుర్తు చేశారు. తమను ఈ ప్రభుత్వమైన అదుకోవాలని వారు కోరారు.



పాఠశాల ప్రవేశ వయస్సు

# ఆరేళ్లు

## కేరళ ప్రభుత్వం నిర్ణయం

**తిరువనంతపురం, (నినాదం):** కేరళలో పాఠశాల ప్రవేశ వయస్సు ఆరేళ్లుగా మార్చవచ్చని మంత్రి వి. శివన్‌కుట్టి అన్నారు. అధికారిక విద్య కోసం ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాల ప్రవేశ వయస్సు ఐదు సంవత్సరాలుగా ఉంది. దీనిని 2026–27 విద్యా సంవత్సరం నుండి ఆరు సంవత్సరాలకు పెంచవచ్చని మంత్రి తెలిపారు. ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలు అధికారిక విద్యను అభ్యసించేందుకు సిద్ధంగా ఉంటారని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని ఆయన తెలిపారు. అందుకే విద్యాపరంగా అభివృద్ధి చెందిన అన్ని దేశాలు అధికారిక విద్యలో ప్రవేశ వయస్సును ఆరు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. కానీ కేరళ సమాజం ఐదు సంవత్సరాల వయస్సులో పిల్లలను మొదటి తరగతిలో చేర్చుకుంటోందని, అయితే ఆరేళ్ల వయస్సులోనే పెద్ద సంఖ్యలో పిల్లలు పాఠశాలలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం 50 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు తర్వాత పాఠశాలకు హాజరవుతున్నారని, దీనిని ప్రోత్సహించాలని మంత్రి శివన్‌కుట్టి అన్నారు.

## సాక్షి ఆఫీసు వద్ద భూమా అఖిలప్రియ ధర్నా

**కల్లూరు, (నినాదం):** సాక్షి దినపత్రికపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షిలో తనపై తప్పుడు కథనాలు రాస్తున్నారంటూ మండిపడ్డారు. గురువారం కల్లూరు మండలం దిన్నెదేవరపాడు సాక్షి ఆఫీసు వద్ద ఆమె ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా అఖిల ప్రియ మాట్లాడుతూ..



' చికెన్ సెంటర్‌లు, వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నానని నాపై తప్పుడు కథనాలు రాస్తున్నారు. సాక్షి యాజమాన్యంపై పరువు నష్టం దావా వేస్తా. న్యాయ పరంగా పోరాడతా. నిరాధారమైన వార్తలు సాక్షి పత్రికలో రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా పేరుతో భారీగా అవినీతి జరిగిందని కొద్దిరోజుల క్రితం భూమా అఖిల ప్రియ అన్నారు. వైసీపీ హయాంలో 120 కోట్ల రూపాయలతో క్రీడలు నిర్వహించామని గొప్పలు చెప్పుకున్నారని, క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించలేదని మండిపడ్డారు. పబ్లిసిటీ కోసం ఏకంగా 35 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం న్నారు. ఆటల్లో గెలుపొందిన వారికి ఇంకా నగదు ప్రోత్సాహకాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారే గానీ, వాటి వివరాలు ఇవ్వడం లేదని అన్నారు. విశాఖ పట్టణంలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో కూడా పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు

## కాశీనాయన ఆలయాన్ని కూల్చేస్తే చర్యలేవి ఎక్స్ వేదికగా జగన్ తీవ్ర స్పందన



**అమరావతి, (నినాదం):**

రాష్ట్రంలో ఆలయాల కూల్చివేతలు, హిందూధర్మంపై కొనసాగుతున్న దాడులపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అని జగన్ ప్రశ్నించారు.

ఇక, అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేతతో పాటు- వాటి తొలగింపుపై 2023 ఆగస్టు 7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది అని మాజీ సీఎం జగన్ తెలిపారు. కానీ, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా?.. ఈ అంశంపై అప్పటి కేంద్ర మంత్రికి నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్ర పరిధిలో ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని కోరాను.. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్య కూడా తీసుకోలేదు.. ఆలయాల పట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణ పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది అని జగన్ తెలిపారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది అని వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. అయితే, డిప్యూటీ- సీఎం పర్యవేక్షణలో ఉన్న పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన దాడి చేశారని మండిప డ్డారు. ఇక, ఈ కూటమి ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీ-టీ-డీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశీనాయన క్షేత్రంలో గుడి కూల్చివేశారని జగన్ తెలిపారు.

# వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

## తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం



2వ పేజిలో..


**చెన్నై, (నినాదం):**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది.

# ఏపీలో 28 ఎంపిపీ, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు

## కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ

ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జర్గగకుండా 144 సెక్షన్ అమలు



2వ పేజిలో..

**అమరావతి, (నినాదం):** ఏపీలో స్థానిక సంస్థల స్థానాల 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు.

వల్లభనేని వంశీకి

# బిగ్ షాక్..

## కోర్టు కీలక నిర్ణయం..



2వ పేజిలో..

**విజయవాడ, (నినాదం):** వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సెషన్స్ కోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వంశీ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో బెయిల్ కోరుతూ విజయవాడ 12 అదరపు డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో వంశీ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయస్థానం.. డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ71గా ఉన్నారు. ఇక సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనూ వంశీ ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసుల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ కోరుతూ కోర్టులను ఆశ్రయిస్తున్నప్ప టికీ.. ప్రతిసారి ఎదురుదెబ్బే తగులుతుంది.

## ఓలా, ఉబర్‌లకు షాక్.. కేంద్రం కొత్త యాప్..




2వ పేజిలో..

## వారికి భయపడే ప్రసక్తే లేదు.. మాజీ మంత్రి



2వ పేజిలో..

# కొడాలి నానికి జగన్ పరామర్శ

## ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా




**అమరావతి, (నినాదం):** వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని ఫోన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. నానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని నిర్ధారించిన ఏఐజీ వైద్యులు.. వైద్య పరీక్షల్లో గుండె సంబంధిత సమస్యలున్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుం టున్నారు. త్వరలోనే ఆపరేషన్ కూడా చేయాల్సి ఉంటుందని నాని కుటుంబ సభ్యులకు ఏఐజీ డాక్టర్లు సమాచారం ఇచ్చారు. ఇక, డాక్టర్లతో మాట్లాడి కొడాలి నాని అనారోగ్యంపై వాకబు చేసి ధైర్యంగా ఉండాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

బంధువులు, సన్నిహితులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో నాని ఆరోగ్యంపై ముందుగా వెల్లడించని వైసీపీ నేతలు.. అయితే, నిన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిరావడంతో హైదరాబాద్ లోని కొండాపూర్ గల ఏఐజీ ఆసుపత్రిలో అతడ్ని జాయిన్ చేశారు. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో కొడాలి నాని చికిత్స పొందుతున్నారు.

# ఏపీలో 28 ఎంపిపీ, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు

**ఏపీలో 28 ఎంపిపీ, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు**

**కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ**

**ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ్గకుండా 144 సెక్షన్ అమలు**

**అమరావతి, (నినాదం):** ఏపీలో స్థానిక సంస్థల స్థానాల 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికల్లో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా.. అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బిక్కవోలు మండలం బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. ఏపీలోనే తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ గెలిచారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తేతలి సుమను అభినందించారు. కడప జిల్లాలో ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైసీపీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ ఛైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనకాపల్లి జిల్లాలో సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న చొక్కాకుల గోవింద్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. దానికి ఈ రోజు ఎన్నిక జరుగుతోంది. దీంతో ఎంపీటీసీలు జనసేన అభ్యర్థి మామిడి లక్ష్మిని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ మండల ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైసీపీ 13 గెలిపొందగా టీడీపీ ఒకరు గెలుపొందారు. వైసీపీ నుండి ఒకరు టీడీపీలోకి చేరారు. దీంతో ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు, వైసీపీకి 12 మంది సభ్యులు ఉన్నారు. ఇక్కడ ఎన్నికపై ఉత్కంఠత నెలకొంది. ఏలూరు జిల్లాలో కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

## దర్శకుడు రమేష్ సోదరి మృతి

**సంతాపం తెలిపిన డిప్యూటీ సీఎం పవన్**



**అమరావతి, (నినాదం):** టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి గురువారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి మాదాసు సత్యవతి హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డాను. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి కుటుంబంలోని ఇతర సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా సమయం గడిపిన జ్ఞాపకాలు ఉన్నాయి. సత్యవతి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

## మళ్లీ తిరుమల



## ఆలయంపై వెళ్లిన విమానం

**ఆగ్రహం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు**

**ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్**

**అమరావతి, (నినాదం):** తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళు న్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**విజయవాడ, (నినాదం):** తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి మైనార్టీలకు అండగా ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నా మని ఆయన తెలిపారు. గురువా రం సాయంత్రం విజయవాడలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేదలతో తానుండాలనేదే తన జీవితాశ మయని ఆయన పేర్కొన్నారు. నూటికి నూరు శాతం పేదల్నిపైకి తీసుకొచ్చేందుకే పీ4ను మార్చి 30వ తేదీ నుంచి చేపడుతున్నామని ఆయన వివరించారు. పేదరికంలో ఉన్న ప్రతీ ముస్లిం కుటుంబాన్ని ఆర్థికంగాపైకి తీసుకొస్తామ న్నారు. అలాగే వక్ఫ్ బోర్డు ఆస్తులని కాపాడతామని ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత సామరస్యాన్ని కాపాడుతూ.. ముస్లిం మైనార్టీ లను అన్ని విధాలాపైకి తీసు కొస్తామని తెలిపారు. ముస్లిం మైనార్టీలతో తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచీ అనుబంధం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకొన్నారు. సమైఖ్య ఆంధ్రలోనైనా.. నవ్యాంధ్రలోనైనా ముస్లింలకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. ఉర్దూని రెండో భాషగా గుర్తించటంతో పాటు వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని కాపాడుతూ వచ్చామని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. అలాగే హైదరాబాద్, కర్నూల్‌లో ఉర్దూ విశ్వవిద్యాలయాలు తీసుకొచ్చా మన్నారు. ఇక హైదరాబాద్, కర్నూల్, విజయవాడల్లో హజ్ హౌస్ నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. రంజాన్ పండగ సందర్భంగా తోఫా ఇవ్వటంతో పాటు ఇమామ్‌లు, మౌజమ్‌లను ఆదుకుంది తెలుగుదేశం పార్టీనేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో గతంలో కంటే ఈ సారి రూ. 1,300 కోట్లు అదనంగా మైనార్టీలకు కేటాయించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రతీ పేదవాడినిపైకి తీసుకొచ్చే కార్యక్రమమే పీ4 అని ఆయన అభివర్ణించారు. రంజాన్ మాసంలో ఈ రోజు మీ అందరికి కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నా రు. ఈ సందర్భంగా అందరికి సీఎం చంద్రబాబు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. గత 40 ఏళ్లుగా తాను సైతం రంజాన్ మాసంలో భాగస్వామ్యం అవుతున్నానన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వంతోపాటు ధార్మికచిం తన కూడికే రంజాన్ మాసమని ఆయన పేర్కొన్నారు. ఉదయం నుంచి ఖురాన్ చదవడం.. ఇతరలుకు సహాయం చేయడం వంటి మంచి పనులు చేస్తున్నా రంటూ ముస్లిం సోదరులపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు కురిపించారు. పాజిటీవ్ ఆలోచనలతో.. అందరూ బాగుండాలని పని చేస్తున్నారని తెలిపారు. ఖురాన్ నేర్పించిన మంచి గుణం.. డబ్బులున్నవాళ్లు పేదలకు సాయం చేయడమన్నారు. ఈ ఇఫ్తార్ విందులో మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండీ ఫరూక్ పాల్గొన్నారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి సీఎం చంద్రబాబు నమాజ్ చేశారు.

## జగన్ నిర్లక్ష్యంతోనే పోలవరం ఆలస్యం

**పోలవరం, (నినాదం** ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన నిర్వాసితులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికి పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం నిర్వాసితులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు- జమ చేశామని తెలిపారు.. 2019లో తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాందని తెలిపారు.. 400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ .990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం అని వెల్లడించారు. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని.. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.. పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. వందేళ్లలో రెండువేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్ళింది.. 1940లో ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారు.. అది సాధ్యం కాక ధవళేశ్వరం కట్టారు.. 2004లో పనులు ప్రారంభం అయిన లిటిగేషన్ లో పడింది.. విభన చట్టంలో పోలవరం అంశం ఉండటంతో నిర్మాణం సాధ్యం అవుతుందని నమ్మకం వచ్చింది.. కేంద్రం అపుడు ఇప్పుడు చాలా సాయం అందించింది.. 2019నాటికి 73శాతం పనులు పూర్తి చేశాం.. గిన్నీస్ రికార్డు స్థాయిలో కాంక్రీట్ పనులు చేశాం.. 22 సార్లు నేరుగా, 88 సార్లు వర్చువల్ గా ప్రాజెక్టు రివ్యూలు చేశాం.. కానీ, ఇపుడు ప్రాజెక్టు చూస్తుంటే బాధగా ఉంటుంది.. ఎలా ఉండాల్సిన ప్రాజెక్టు ఎలా తయారు చేశారు.. తెలియని తనం, అహంభావంతో ప్రాజెక్టు సర్వ నాశనం చేశారని ఫైర్ అయ్యారు.. ఇకపోతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశిరచిన సమయంలో పూర్తిచేయని కాం ట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికా రులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు సీఎం.. సీఎం మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవా లన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయిం చిన పనులను నిర్దేశిరచిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలా ఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంత మంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని, రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీలను జులై, 2026 నాటికి పూర్తిచేయాల న్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హోటల్స్ ఏర్పాటు-చేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు-, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

# ఓలా, ఉబర్‌లకు షాక్.. కేంద్రం కొత్త యాప్..



**న్యూఢిల్లీ, (నినాదం):** ఓలా, ఉబర్‌ల దోపిడికి చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతోంది. పట్టణాలు, నగరాలు, పల్లెలు అనే తేడా లేకుండా వాహనాల వినియోగం పెరిగిపోతుంది. నగరాల్లో ఉద్యోగం చేసే వారికి సొంత వాహనం తప్పనిసరి. లేకపోతే బస్సులో పడి ఆఫీసుకు చేరాలంటే చాలా కష్టం. సొంతంగా వాహనాలు లేని వారు.. ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మీద ఆధారపడుతుంటారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఓలా, ఉబర్ వంటి యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. వీటిల్లో కార్, బైక్, ఆటో బుక్ చేసుకునే సౌకర్యం ఉంది. ఇక ఈ యాప్స్‌లో రిజిస్టర్ చేసుకునే డ్రైవర్ల వద్ద నుంచి ఆయా కంపెనీలు కొంత మొత్తం వసూలు చేస్తాయి. దీని వల్ల డ్రైవర్లకు నష్టం వాటిల్లుతుంది. ఈసమస్యకు చెక్ పెట్టి.. డ్రైవర్లకు మేలు చేసేందుకు కేంద్రం రంగంలోకి దిగనుంది. ఓలా, ఉబర్‌లకు పోటీగా కొత్త యాప్ తీసుకురాబోతుంది. ఆ వివరాలు..ఓలా, ఉబర్‌ల దోపడికి చెక్ పెట్టి.. డ్రైవర్లకు లాభం చేకూర్చేందుకు గాను కేంద్ర ప్రభుత్వం.. సహకార్ టాక్సీని తీసుకురాబోతున్నట్లు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా ప్రకటించారు. ఈ సహకార్ టాక్సీ యాప్ కూడా ఓలా, ఉబర్‌లా మాదిరి రైడ్ సర్వీస్‌లను అందిస్తుందని.. తెలిపారు. టూ వీలర్స్, టాక్సీలు, ఆటోలు ఈ యాప్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చని అమిత్ షా తెలిపారు. అంతేకాక ఈ సహకార్ టాక్సీ యాప్.. ఓలా, ఉబర్‌లా మాదిరి డ్రైవర్స్ దగ్గర నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయదని.. మొత్తం వారికే చెల్లిస్తామని తెలిపారు.సాధారణంగా ఓలా, ఉబర్ వంటి కంపెనీలు.. కస్టమర్ నుంచి తీసుకున్న ఛార్జీలో భారీగా కోత విధించి.. మిగతా డబ్బును డ్రైవర్లకు, రైడర్లకు చెల్లిస్తున్నాయి. దీనిపై డ్రైవర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కార దిశగా ఆలోచించిన కేంద్ర.. సహకారి టాక్సీ యాప్‌ను తీసుకువచ్చింది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. "మా నినాదం సహకార్ సే సమృద్ధి. అయితే దీన్ని కేవలం నినాదాలకే పరిమితం చేయము. దీన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాము. ఈ సహకార్ యాప్ తయారీ కోసం.. మా ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలుగా అవిశ్రాంతంగా కృషి చేసింది. డ్రైవర్లకు లాభాలు అందించే ఈ యాప్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నాము" అని చెప్పుకొచ్చారు.ఓలా, ఉబర్‌లలో ఛార్జీలు వేర్వేరుగా ఉంటాయి. అలానే మనం వినియోగించే మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్‌ని బట్టి కూడా రైడ్ ఛార్జీలు మారుతుంటాయి. తాజాగా రైడ్ బుకింగ్ అనే అంశం.. ఐఫోన్ లేదా ఆండ్రాయిడ్ ఫోన్‌లలో బుక్ చేసుకుంటున్నారా అనే దాని ఆధారంగా కూడా రైడ్ ఛార్జీలు మారుతున్నాయని నివేదికలు వెల్లడించాయి. దాంతో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) ఓలా, ఉబర్‌లకు నోటీసులు జారీ చేసింది.అయితే ఈ ఆరోపణలను ఓలా ఖండించింది. ప్లాట్‌ఫామ్ ఆధారితంగా ధరలు మారతాయనే దాన్ని తోసిపుచ్చింది. "మా కస్టమర్లందరికీ మేము ఒకే విధమైన ధరలు అందిస్తున్నాం. సెల్‌ఫోన్ ఆధారంగా ధర నిర్ణయించడం లేదు" అని వెల్లడించింది. అలానే ఉబర్ కూడా ఈ ఆరోపణలను ఖండించింది. అయితే.. ఇప్పుడు ఏకంగా కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక యాప్‌ను తీసుకురానుండటంపై ఉబర్, ఓలాలకు షాక్ అనే చెప్పవచ్చు

## స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు మరోసారి పొడిగింపు



**హైదరాబాద్ (నినాదం):** తెలంగాణలోని విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. స్కాలర్‌షిప్స్, ట్యూషన్ ఫీజుల దరఖాస్తు గడువు మరోసారి పొడిగిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో ప్రస్తుత విద్యాసంవత్సరానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థుల బోధన ఫీజులు, ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 31 వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి దరఖాస్తు ప్రక్రియ గడువు మార్చి 31తో ముగియనుంది. అయితే మరో మూడునెలలపాటు పొడిగించింది. ఇప్పటికే డిసెంబరు 31తో ముగియాల్సిన గడువును తర్వాత జనవరి 31 వరకు, ఆ తదుపరి మార్చి 31కి వరకు మరోసారి పొడిగించింది. తాజాగా మరోసారి అవకాశం కల్పించింది. కొన్ని ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాలు ఆలస్యం కాగా, ఆయా ప్రవేశాల సమాచారం ప్రభుత్వానికి రావడంలో ఆలస్యమైంది. దీంతో అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు. కొత్తగా కోర్సుల్లో చేరిన విద్యార్థులు దాదాపు 5 లక్షల మందికిపైగా ఉంటారని అంచనా. ఇప్పటికి 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మే 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2024-25 విద్యాసంవత్సరానికి 11,88,120 మంది విద్యార్థులకు గాను 10,34,074 మంది దరఖాస్తు చేశారు. ఎంబీబీఎస్, పీజీ మెడికల్ ప్రవేశాలు ఇంకా పూర్తికానందున విద్యార్థుల వివరాలను కాళోజీ వర్సిటీ ఎస్సీ సంక్షేమశాఖకు ఇవ్వలేదు. వివరాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు దరఖాస్తు చేయడానికి వీల్లేకుండా పోయింది. దీంతో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి మే 31 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయినవారు ఈ-పాస్ వెబ్‌సైట్ ద్వారా కళాశాలల యాజమాన్యాలు మే 31 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

## వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల హక్కులకు భంగం

**తమిళనాడు అసెంబ్లీలో స్టాలిన్ తీర్మానం**



**చెన్నై, (నినాదం):** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ గురువారం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది స్టాలిన్ అన్నారు. ఈ బిల్లుపై గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర హక్కులు, సంస్కృతి సంప్రదాయాలకు వ్యతిరేకంగా పథకాలను ప్రవేశపెడుతోంది. భారతదేశంలో వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు ఉన్నాయి. కానీ వారు రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకునే ఉద్దేశంతోనే వీటన్నింటినీ చేస్తున్నారు. ఇటీ-వల కేంద్రం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకంగా ఉంది. ఈ బిల్లు ముస్లిం హక్కుల్ని నాశనం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ముస్లింల సంక్షేమం గురించి గానీ, హక్కుల గురించి గానీ ఎప్పుడూ ఆలోచించలేదు. కాబట్టి కేంద్రం తెచ్చిన ఈ బిల్లుకి వ్యతిరేకంగా మేము తీర్మానం చేయాల్సిన స్థితిలో ఉన్నామని ఆయన అన్నారు. వక్ఫ్‌బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు భాగం కావడం.. వక్ఫ్ ఆస్తుల్ని ఆక్రమించుకోవడానికి ఒక మార్గం. దీనికే ముస్లింలు భయపడుతున్నారు. ఇది మత స్వేచ్ఛకు విరుద్ధం. ముస్లిం మనోభావాలను దెబ్బతీస్తోంది. వీటిపై కేంద్ర ప్రభుత్వం పట్టించుకోదు. ఈ బిల్లు జెపిసిలోని డిఎంకె సభ్యులు ఎ.రాజా, ఎం.ఎం అబ్దుల్లా దీనికి వ్యతిరేకంగా మాట్లాడారు. డిఎంకెతో సహా అనేక పార్టీలు దీనిని వ్యతిరేకించాయి. వక్ఫ్ బిల్లును పార్లమెంటు-లో ఎప్పుడైనా ప్రవేశపెట్టవచ్చు. ప్రతిపక్షంగా ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఈ సవరణ భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డును అణిచివేస్తుంది. అందుకే వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా నేను తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు స్టాలిన్ తెలిపారు.

# అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్

**బిజెపిలో చేరిన బిక్కవోలు ఎంపిటిసిలు**

కాకినాడ,మార్చి27(ఆర్ఎన్ఎ): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే ఎంపీలు మొదలుకొని.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది.. పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీల్లో చేరుతున్నారు.. తాజాగా, తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.. బిక్కవోలులో పలువురు వైసీపీ ఎంపీటీసీలు పార్టీకి రాజీనామా చేసి.. భారతీయ జనతా పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ ఎన్నికల్లో తొస్సిపూడి ఎంపీటీ-సీ సభ్యురాలు తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, రిటర్నింగ్ అధికారి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. టీ-డీపీ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి.. నూతన ఎంపీపీ సుమకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో, రాష్ట్రంలో తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. గతంలో వైసీపీ ఎంపీపీ రాజీనామా చేయగా ఆ పదవికి నేడు ఎన్నికలు జరిగిన విషయం విదితమే.. అయితే, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు ఎంపీపీ స్థానం కోసం.. వైఎస్ఆర్సీపీకి చెందిన పదిమంది ఎంపీటీ-సీలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నట్టు- బీజేపీ నేతలపై విమర్శలు వినిపిస్తున్నాయి.. కో ఆప్షన్ సభ్యులు ఓట్లతో కలిపి బిక్కవోలు ఎంపీపీ పదవిని బీజేపీ దక్కించుకుంది.. రాష్ట్రంలో బీజేపీ తరపున ఎన్ని-కై-న మొట్టమొదటి ఎంపీపీ స్థానం ఇదే.. తొస్సిపూడికి చెందిన సుమా సూర్య చంద్రారెడ్డి ఎంపీపీగా ఎన్నికయ్యారు.. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారం మొత్తం కొనసాగినట్టు- చెబుతున్నారు.. ఎన్నికకు కొద్దిసేపటి ముందే బీజేపీలో చేరి కండువాలు మార్చుకున్నారు ఎంపీటీ-సీలు..

## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

**తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ**


**న్యూఢిల్లీ, (నినాదం):** బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్చిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

## 'వారికి భయపడే ప్రసక్తే లేదు'.. మాజీ మంత్రి

**అమరావతి, (నినాదం):** ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం నిధులు గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ క్రమంలో నేడు(గురువారం) ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం పోలవరం నిధులు మళ్లించినట్లు నిరూపించండని సవాల్ విసిరారు. నిధులు మళ్లించినట్లు నిరూపిస్తే చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబే అని మండిపడ్డారు. అధికారం లేనప్పుడు పోయే వారి గురించి ఆలోచించ వద్దు అన్నారు. నన్ను కూడా జైల్లో వేస్తా అంటున్నారని అన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు.. అరెస్టులను సాధించి ప్రజాశక్తిని సాధించలేరని ఆయన పేర్కొన్నారు. అరెస్టులను సాధించి జగన్ శక్తి ఆపలేరని అంబటి రాంబాబు తెలిపారు. ఏసీబీ, సీఐడీ, పోలీసుల కేసులకు భయపడే ప్రసక్తే లేదని అంబటి రాంబాబు తేల్చి చెప్పారు. అరెస్టులను సాగించి వైఎస్ జగన్ శక్తిని ఆపలేరని, ఆ కేసులకు భయపడే వాళ్లు వైసీపీ నుంచి సర్దుకుంటారని, లేని వాళ్లు కొనసాగుతారన్నారు. నిలబడి పోరాడటం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మాజీ సీఎం జగన్‌ను నిర్బంధించడంతోనే ఈ రాజకీయ పార్టీ దూకుడు ప్రారంభమైందని పేర్కొన్నారు. ఈ క్రమంలో వికృత చేష్టలు చేస్తున్న రెడ్‌బుక్ రచయిత, సీఎం చంద్రబాబు తనయుడు మంత్రి లోకేష్ దుస్థితి రాబోయే కాలంలో చూడబోతున్నామని జోస్యం చెప్పారు. తమ పార్టీ నుంచి వెళ్లిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఆ ఇంటినే తగలబెడదామంటున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు దుయ్యబట్టారు. సమయం వచ్చినప్పుడు అద్భుతంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

## బాబు కాళ్ల మీద పడ్డ వైపీసీ మాజీ నేత

**అమరావతి, (నినాదం):** ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కాళ్లపై పడ్డారు. ఇవాళ ఆయన పోలవరం ప్రాజెక్టు సందర్శనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిశారు. అయితే, జయమంగళను చంద్రబాబు ఆప్యాయంగా దగ్గరకి తీసుకున్నారు. జయమంగళ త్వరలోనే తెలుగుదేశం పార్టీలోకి తిరిగి వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. టీవల వైసీపీకి,ఎమ్మెల్సీ పదవికి జయమంగళ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వైసీపీ ఎమ్మెల్సీ పదవి ఇస్తాననటంతో తెలుగుదేశం వదిలి వైసీపీలోకి వెళ్లారు జయమంగళ వెంకటరమణ. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి, ఎమ్మెల్సీ పదవి కి రాజీనామా చేశారు. అయితే, మండలి చైర్మన్ దగ్గర ఇంకా అతని రాజీనామా పెండింగ్ లో ఉంది. ఇలా ఉండగా, జయమంగళ వెంకటరమణ 1999లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు.



# రుణమాఫీ కథ ముగిసినట్టేనా..!

- సాంకేతిక తప్పిదాల మూలంగా వేలాది మంది రైతులకు అన్యాయం
- ఈకేవైసీ వివరాలను నమోదు చేయడంలో బ్యాంకుల్లో ఆపరేటర్లు చేసిన తప్పిదాలు




**కోదాడ,నినాదం :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రుణమాఫీ పథకంలో స్పష్టత లోపించడంతో క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. మంత్రులు చేసే ప్రకటనలకు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా భిన్నమైన లెక్కలో తేలుతున్నాయి. రూ. 2లక్షల వరకు ఉన్న రుణాలన్నింటిని రుణమాఫీ పథకంలో మాఫీ చేశామని వివిధ వేదికల్లో సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించినప్పటికి 40 శాతానికి పైగా రుణమాఫీ నిధులు పొందని రైతులు ఉన్నారు. వాస్తవంగా అర్హత ఉన్న రైతుల దరికి రుణమాఫీ నిధులు చేరకపోవడానికి క్షేత్రస్థాయిలోని అధికారులు చేసిన తప్పిదాల ఫలితంగా రుణమాఫీ నిధులకు అనేకమంది దూరం అయ్యారు. ఈకేవైసీ వివరాలను నమోదు చేయడంలో బ్యాంకుల్లో ఆపరేటర్లు చేసిన తప్పిదాల ఫలితంగా కుటుంబాలకు సంబంధం లేని ఇతర రైతు కుటుంబాల వివరాలు నమోదు కావడంతో రుణమాఫీ పొందడానికి అనేక కుటుంబాలు దూరం కావడంతో గ్రామాల్లో కొంత వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. సాంకేతిక తప్పిదాల మూలంగా వేలాది మంది రైతులకు అన్యాయం జరుగుతున్నా పెడచెవిన పెడుతున్న దొరలతో పాలకులు ఉండడం శోచనీయం. తీరని రుణంతో ఇటు ప్రభుత్వం, అటు రైతాంగం సందిగ్ధంలో పడ్డ పరిస్థితి జిల్లాలో ఏర్పడింది.

**బ్యాంకర్లు చేసిన తప్పిదాలతో తోడైన సాంకేతిక సమస్య...**

ఇదిలా ఉండగా ప్రతి రైతు కుటుంబానికి రూ.2లక్షల లోపు రుణాలు కలిగిన వారందరికి రుణమాఫీ నిధులను మాఫీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం చేసిన ప్రకటనతో రుణమాఫీ ప్రక్రియకు జూలై 18న శ్రీకారం చుట్టింది. ఇప్పటికి నాలుగు విడతల రుణమాఫీ ప్రక్రియకు అడుగులు వేసి రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు కసరత్తు పూర్తి చేసింది. కాగా వాస్తవంగా క్షేత్రస్థాయిలో నేటికి అనేక మంది రైతులు రూ.50వేల లోపు పంట రుణాలు పొంది రుణమాఫీ పథకానికి అర్హులై ఉన్నప్పటికి బ్యాంకర్లు చేసిన తప్పిదాలు, సాంకేతిక సమస్యలు తోడు అవ్వడంతో నాలుగు విడతలుగా ప్రభుత్వం నిధులను జమ చేసిన రుణమాఫీ పథకంలో ప్రయోజనం పొందలేని సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నాలుగు విడతల్లో 48,196 మంది రైతులకు రూ.508.47కోట్లు మాఫీ జరగాల్సి ఉంది. మూడు విడతలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 68,584 మంది రైతులకు గాను 553.82కోట్లు, సూర్యాపేట జిల్లాలో 1,12,259 మంది రైతులకు గాను 845..5 కోట్లు, నల్గొండ జిల్లాలో2,12,486 మంది రైతులకు గాను 17,67,098కోట్ల నిధులు రుణమాఫీ కింద రైతుల ఖాతాలో జమ అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వాస్తవంగా ఉమ్మడి జిల్లాలో 5.50లక్షల మంది రైతులకు రుణమాఫీ నిధులు అందాల్సి ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఇప్పటి వరకు సుమారుగా 3.85లక్షల మందికి మాత్రమే రుణమాఫీ నిధులు జమ అయినట్లు తెలుస్తుంది.

**మంత్రి తుమ్మల ప్రకటనతో రైతుల ఆందోళన...**

బుధవారం జరిగిన ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశం సందర్భంగా సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి రూ.2లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతు కుటుంబాలకు రుణమాఫీ చేస్తున్నట్లు ఎక్కడ తాము ప్రకటించలేదని, కుండ బద్దలు కొట్టి చెప్పడంతో గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకర్ల తప్పిదాలతో పాటు సాంకేతిక సమ స్యలతో రుణమాఫీ పథకానికి దూరం అయిన రైతు కుటుంబాలకు రుణమాఫీ పథ కంలో ప్రయోజనం కల్పించేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు రూ.2లక్షలకు పైగా రుణాలు పొందిన రైతులందరూ తిరిగి బ్యాంకుకు చెల్లించిన బాధిత రైతు కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కాప్రా సర్కిల్ కార్యాలయం వద్ద సీపీఎం నాయకుల ధర్నా

**- అర్హులైన పేదలందరికీ 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్**



**కాప్రా మార్చి 27 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇంది రమ్మ ఇండ్లు, ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కాప్రా సర్కిల్ కార్యాలయం ముందు సిపిఎం నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ... సిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై కుషాయిగూడ సాయి నగర్ , వివేకానంద నగర్ , నాచారం బాబా నగర్ ప్రాంతాలలో సర్వే నిర్వహించడం జరిగింద న్నారు. ఈ సర్వేలో అనేకమంది ప్రజలు ఇల్లు లేక, కాంగ్రెస్ పార్టీ ప్రకటిం చిన ఆరు గ్యారంటీలు అమలు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రూ. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ దాదాపు 70% కుటుంబాలకు సబ్సిడీ గ్యాస్ అందడం లేదన్నారు. అదే విధంగా సంవత్సరాల తరబడి వికలాంగులు వితంతువులు, వృద్దులు దరఖాస్తు చేసుకొని పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ. 2,500 రుపాయలు ఇస్తామని, ఈ బడ్జెట్లో దానికోసం బడ్జెట్ కేటాయించలేదని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాప్రా సర్కిల్ అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్యదర్శి పి గణేష్, సుహాసిని, సిపిఎం నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల మార్చి 27(నినాదం న్యూస్):** మత సమరసానికి ప్రతీక రంజాన్ పండుగ అని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అట్లాస్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన రంజాన్ మాసం ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండు మతసామరస్యానికి ప్రతీకా అని ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సోదరుభావంతో ఆయు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తాసిల్దార్ కృష్ణయ్య, రాజేంద్ర కుమార్ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## చేవెళ్ల కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి ఎన్నిక



**చేవెళ్ల మార్చి 27 (నినాదం న్యూస్):** చేవెళ్ల సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం చేవెళ్ల సివిల్ కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు ఎన్నికలు నిర్వహించారు. ఈ నూతన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 87 మంది న్యాయవాదులు పాల్గొనగా అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించారు. అధ్యక్ష పదవి కోసం మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పోటీ పడగా, మధుసూదన్ రెడ్డికి 39 ఓట్లు పోలవగా, శ్రీనివాస్ రెడ్డి 48 పోలయ్యాయి. మధుసూదన్ రెడ్డి పై శ్రీనివాస్ రెడ్డి 9 ఓట్ల తేడాతో విజయం సాధించారు.ప్రధాన కార్యదర్శి పదవి కోసం చేగురి మహేష్ కుమార్ గౌడ్, బురాన్ సత్యానందం పోటీ పడగా, బురాన్ సత్యానందంకు 42 ఓట్లు నమోదు అవ్వగా,చేగురి మహేష్ గౌడ్ 45 పోలయ్యాయి, బురాన్ సత్యానందం పై మహేష్ గౌడ్ 3 ఓట్ల తేడాతో విజయం సాధించారు. స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ పదవి కోసం మహమ్మద్ ముక్తార్ షరీఫ్, అత్తెల్లి ప్రభాకర్ రెడ్డి పోటీపడ్డారు. మహమ్మద్ ముక్తార్ షరీఫ్ కి 28 ఓట్లు నమోదు అవ్వగా అత్తెల్లి ప్రభాకర్ రెడ్డికి 58 ఓట్లు పోలయ్యాయి, ఒక ఓటు నోటాకు పడగా, అత్తెల్లి ప్రభాకర్ రెడ్డి 30 ఓట్లతో విజయం సాధించారు. ట్రెజరర్ గా కే కుమార్, రవీందర్ రెడ్డి పోటీ పడగా, కే కుమార్33 కు ఓట్లు నమోదు అవ్వగా రవీందర్ రెడ్డి కి 53ఓట్లు నమోదు అయ్యాయి. కుమార్ పై రవీందర్ రెడ్డి 20 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాండురంగారెడ్డి రవి శంకర్ గౌడ్ ఎన్ చంద్రశేఖర్ జి చంద్రశేఖర్ గురువారెడ్డి తలారి ప్రకాశం ప్రకాశం కావలి రవీందర్ యాదవ్ తోటి న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధి యువతతోనే సాధ్యం



**మహేశ్వరం మార్చి 27 ( నినాదం న్యూస్) :** సమాజాభివృద్ధి యువత తోనే సాధ్యమని కోఆర్డినేటర్ కెప్టెన్ కృష్ణవేణి ప్రొఫెసర్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం ఎన్ సి సి ఫేర్వెల్ అత్యంత వైభవంగా సిటీ కళాశాలలో ఆటల పాటల నృత్యాలతో అంగ రంగ వైభవంగా విద్యార్థులతో కొనసాగింది. హైదరాబాద్ సిటీ కళాశాల పేరు ప్రఖ్యాతి గాంచిన తెలంగాణ రాష్ట్రంలోని విద్య వైద్య ఆరోగ్య అన్ని రంగాల్లో రాణించిన విద్య సంస్థ చరిత్ర ఉందన్నారు. ఒక సంవత్సర కాలంలో తమ చేసినటువంటి కార్యక్రమాలు తమ పాల్గొన్నటువంటి రాష్ట్ర, జాతీయ రిపబ్లిక్ పేరడు, ఆర్మీ క్యాంపుల గురించి అద్భుతంగా వివరించారు. జాతీయ స్థాయిలో నలుగురు ఎంసీ ఎన్సిసి క్యాడేట్లు సెలెక్ట్ కావడం గణతంత్ర దినోత్సవానికి సెలక్షన్ కావడం ఇలాంటి అరుదైన రికార్డ్ చరిత్రలో సిటీ కళాశాల విద్యార్థులు ఉండడం గర్వించదగ్గ అంశం. ఇందులో బంజారా విద్యార్థులు చాలామంది ఎన్సిసి క్యాడేట్ గా ఉన్నారు . ఎన్సిసి కోఆర్డినేటర్ కెప్టెన్ కృష్ణవేణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వందలాది ఎన్సిసి విద్యార్థిని విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంచి ఆర్మీ ఆఫీసర్లుగా మంచి డిసిప్లైన్ కలిగిన విద్యార్థిని విద్యార్థులుగా మంచి కెరియర్లో ఉండాలని ప్రొఫెసర్లు హిత బోధన చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, భాస్కర్, పర్వతాలు, తిరుపతి, లతా రాణి, లక్ష్మణ్ గౌడ్ ఆనంద్, చిత్తరంజన్, సుధారాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పురావస్తు నాణెముల ఉచిత ప్రదర్శన



**కొడంగల్, మార్చి 27 (నినాదం) :** కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు (శుక్రవారం) పురావస్తు నాణెముల ఉచిత ప్రదర్శన ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి చరిత్ర అధ్యాపకులు డాక్టర్ సోమ్లనాయక్ లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి ఎస్సై జీవీ సత్యనారాయణ లు హాజరవుతున్నారని ఈ ప్రదర్శనను తిలకించేందుకు కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలకు ఇప్పటికే ఆహ్వానం అందించామని వారు తెలిపారు కావున పట్టణంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ ఉచిత ప్రదర్శన ఉదయం8 గంటల నుంచి సాయంత్రం4 గంటల వరకు ఉంటుందన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పెంచండి

**- సీపీఐ నాయకుడు ఆదరి శ్రీనివాస్**



**భీమదేవరపల్లి మార్చి 27 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యువత ఉపాధి, కోసం తీసుకొచ్చిన పథకం రాజీవ్ యువ వికాస పథకం గడువు పెంచి రాష్ట్రంలో ఎక్కువమంది యువకులకు లబ్ధి చేకూరేలా చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఆదరి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ యువకులకు స్వయం ఉపాధి కల్పించే కల్పించే పథకంగా ఉండాలని నిరుద్యోగ యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలని భారత కమ్యూనిస్టు పార్టీగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వకుండా నిరుద్యోగ యువకులను పట్టించుకోలేదు. ఇప్పుడున్న పరిస్థితులలో లబ్ధిదారులకు కులము ఆదాయం సర్టిఫికెట్ రావడానికి కొంత ఇబ్బంది జరుగుతున్న పరిస్థితులలో ఈ పథకానికి కొంత గడువు పెంచాలని భారత కమ్యూనిస్టు పార్టీగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం. అర్హులైన లబ్ధిదారులందరికీ పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

## డివిజన్ మౌలిక వసుతులకు కృషి

**- మేకల రాము యాదవ్**



**అల్వాల్, మార్చి 27 (నినాదం న్యూస్) :** మల్కాజ్గిరి శాసనసభ్యులు మరి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ సూచనల మేరకు గౌతం నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ మూడు కమాన్ల వద్ద పాడైపోయి ఉన్న పవర్ బోరు మరమతు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని నీటి ఎద్దుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత



**భీమదేవరపల్లి మార్చి 27 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో గురువారం సాయంత్రం నిషేధిత పొగాకు ఉత్పత్తులను ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గురువారం సాయంత్రం మండలంలోని కొత్త కొండలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారంతో కొత్త కొండకు చెందిన మహమ్మద్ బాబా అనే వ్యక్తి చెందిన ప్యాసింజర్ ఆటోలో నిషేధిత పొగాకు ఉత్పత్తులు రవాణా చేస్తుండగా పట్టుకున్నాడు. మహమ్మద్ బాబా కొప్పూరు కు చెందిన రవీందర్ వద్ద నిషేధిత పొగాకు ఉత్పత్తులు కొని అధిక ధరకు అమ్మేందుకు వెళ్తుండగా, పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న పొగాకు ఉత్పత్తుల విలువ సుమారు 20 వేల వరకు ఉన్నట్టు తెలిపారు. ఆటోను సీజ్ చేసి పొగాకు ఉత్పత్తులను స్వాధీన పరుచు కొని అతనిపై కేసు నమోదు చేసి నట్లు చేస్తున్నట్లు సిఐ పురి రమేష్ తెలిపారు.

**Protium ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనత ప్రకటన**
**(సెక్షన్ 13(4) క్రింద & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) (SARFAESI Act) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేదీ : 10 డిసెంబర్, 2024**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: మొబైల్ 21 మరియు ప్రొప్రైటర్ మొహమ్మద్ షాహెద్ & సహ-రుణగ్రహీత 1. మొహమ్మద్ షాహెద్, 2. తస్నీర్ జహాన్** వారికి చెందిన **రుణ ఖాతా నెం.GS005LAP2172797** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేదీ: 04 డిసెంబర్, 2024 నాటికి రూ.5,32,60,521.3/- (రూపాయలు ఐదు కోట్ల ముప్పై రెండు లక్షల అరవై వేల ఐదు వందల ఇరవై ఒక్కటి మరియు పైసలు మూడు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేదీ : 27 మార్చి, 2025న స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేదీ: 04 డిసెంబర్, 2024 నాటికి రూ.5,32,60,521.3/- (రూపాయలు ఐదు కోట్ల ముప్పై రెండు లక్షల అరవై వేల ఐదు వందల ఇరవై ఒక్కటి మరియు పైసలు మూడు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + హెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది).

**స్థిరాస్తి వివరణ: ఎ) స్థిరాస్తి: ఐటం నెం.1:** ఎస్‌ఆర్‌ఓ భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 32/2021, తేది: 02-01-2021 ప్రకారం షెడ్యూల్ ఆస్తి. యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మాపూర్ గ్రామం, భువనగిరి నుండి జగదేవ్‌పూర్ మెయిన్ రోడ్ వైపున ఉన్న 444 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 55/ఎఎ లోని ఖాళీ ప్లాట్ నెం. 4 (నివాస జోన్ ) (L.P. No. Hmdal011592/Lrs/Gtk/Plg/Hmda/2015-16), Dt. 04-05-2018 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.5, పడమర: 20-0 వెడల్పు రోడ్డు, ఉత్తరం: జగదేవ్‌పూర్ నుండి భువనగిరి పోవు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.8. **ఐటం నెం.2:** ఎస్‌ఆర్‌ఓ భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 359/2021, తేది: 07-01-2021 ప్రకారం షెడ్యూల్ ఆస్తి. యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 227 చ.గ.ల విస్తీర్ణము గల సర్వే నెం. 55/ఎఎ లోని ఖాళీ ప్లాట్ నెం. 5 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పొరుగువారి భూమి, పడమర: ప్లాట్ నెం.4, ఉత్తరం: జగదేవ్‌పూర్ నుండి భువనగిరి పోవు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.8. **ఐటం నెం.3:** ఎస్‌ఆర్‌ఓ భువనగిరి వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4120/2021, తేది: 03-04-2021 ప్రకారం షెడ్యూల్ ఆస్తి. యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, హన్మాపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మొదటి అంతస్తు స్టేజ్, బ్రిడ్జ్ వరుడి గది, వధువు గది, ఫంక్షన్ హాల్, సర్వే నెం. 55/ఎఎలో 3084 చ.గ.ల విస్తీర్ణంలో, జిఎఫ్, ఆర్‌సిసి రూఫ్ 6868.75 చ.అ.ల విస్తీర్ణం మరియు టిన్ షెడ్ రూఫ్ ఏరియా 6868.75 చ.అ.ల విస్తీర్ణం కలిగిన మరియు గ్రౌండ్ ఫ్లోర్, ఒక గది, ఒక స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్స్‌తో ఉన్న ఇంటి నెం. 6-4 (అస్సెస్‌మెంట్ నెం. 563 ప్రకారం) (గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగి ఉన్నది) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: స్టాండ్‌ఫోర్డ్ కాలేజ్, పడమర: 20 వెడల్పు రోడ్డు మరియు పొరుగువారిది, ఉత్తరం: భువనగిరి నుండి జగదేవ్‌పూర్ పోవు 100' వెడల్పు గల రోడ్డు మరియు పొరుగువారిది, దక్షిణం: స్టాండ్‌ఫోర్డ్ కాలేజ్‌కు చెందిన భూమి.

స్వాధీనత తేది: 27 మార్చి, 2025 — ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
స్వాధీనత ప్రదేశం: భువనగిరి, తెలంగాణ — (అధీకృత అధికారి)

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda — మాసబ్ ట్యాంక్ బ్రాంచ్**
1వ అంతస్తు, డి.నెం. 8-2-631, జంక్షన్: రోడ్ నెం. 1 మరియు 12, ఆర్ఎంకె ప్లాజా, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**
దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | కస్బా మారుతీ చిరునామా: 8-7-74/1, పద్మశాలిపురం, రాజేంద్రనగర్, తెలంగాణ రాష్ట్రం-500005. | మొత్తం బకాయిలు: రూ. 7,25,813/- + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏదైన ఉంటే అది తీసివేయగా) | Vehicle Type: MOTOR CAR (SEDAN) Vehicle Make & Model: AMAZE MMC 1.2 VX MT ( I-VTEC) BSVI FUEL: PETROL REG. NO. TS07JM6560 CH. No: MAKDF558JN4314530 E. No: L12B47547419 Model/Date of Registration: 17/11/2022 Colour: METEOROID GRAY M MFG Month/Year: 09/2022 | రూ. 6,50,000/- (రూపాయలు ఆరు లక్షల యాభై వేలు మాత్రమే) | రూ. 65,000/- (రూపాయలు అరవై ఐదు వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 21790015181219, IFSC కోడ్: BARB0MASABT (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, మాసబ్ ట్యాంక్ బ్రాంచ్

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేదీ/రోజు/సమయం: 29.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేదీ: 28.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేదీ: 27.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (మెస్సర్స్ బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ప్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316559 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**
1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 28.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda — మాసబ్ ట్యాంక్ బ్రాంచ్**
1వ అంతస్తు, డి.నెం. 8-2-631, జంక్షన్: రోడ్ నెం. 1 మరియు 12, ఆర్ఎంకె ప్లాజా, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**
దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | గుడిమెట్ల సతీష్ కుమార్ రెడ్డి, ఇం.నెం. 6-3-345/1, మేఘన రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 102, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500041. | మొత్తం బకాయిలు: రూ. 9,69,365/- + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏదైన ఉంటే అది తీసివేయగా) | Vehicle Type: MOTOR CAR (STATION WAGON) Vehicle Make & Model: ISUZU MU-X 3.0 L 2WD, FUEL: DIESEL REG. NO. AP37DM5499 CH. No: M3GUCR854JB500275 E. No: SB6022 Model/Date of Registration: 15/07/2018 Colour: TITANIUM SILVER METALLIC MFG Month/Year: 05/2018 | రూ. 18,00,000/- (రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే) | రూ. 1,80,000/- (రూపాయలు ఒక లక్ష ఎనభై వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 21790015181219, IFSC కోడ్: BARB0MASABT (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, మాసబ్ ట్యాంక్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేదీ/రోజు/సమయం: 29.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేదీ: 28.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేదీ: 27.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (మెస్సర్స్ బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ప్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316559 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**
1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 28.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda — జూబ్లీహిల్స్ బ్రాంచ్**
ప్లాట్ నెం. 217, రోడ్ నెం. 17, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, ఇండియా.
టెలి: ఆఫీస్: 040-23421611, 612, 23553948,
ఫ్యాక్స్: 040-23421613, ఇ-మెయిల్: jubile@bankofbaroda.com

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**
దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును **"ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా"** ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|---|---|
| 1. | బి. స్వామి, ఇం.నెం. 01-078, గాజులరామారం, కుత్బుల్లాపూర్ మం॥, హనుమాన్ టెంపుల్ దగ్గర, హైదరాబాద్-500090. | మొత్తం బకాయిలు: రూ. 2,25,000/- + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏదైన ఉంటే అది తీసివేయగా) | Vehicle: MARUTI CELERIO ZXI BSIV Reg. No. TS08FM5814 CH. No: MA3ETDEIS00446503HH E. No: K10BN7991190 Model: 08/2017 Colour: Pearl Arctic White MFG Month/ Year: 08/2017 | రూ. 2,50,000/- (రూపాయలు రెండు లక్షల యాభై వేలు మాత్రమే) | రూ. 25,000/- (రూపాయలు ఇరవై ఐదు వేలు మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 5,000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 18090015181219, IFSC IFSC కోడ్: BARB0JUBILE (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, జూబ్లీహిల్స్

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేదీ/రోజు/సమయం: 15.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేదీ: 14.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేదీ: 13.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా తనిఖీ చేసుకోవచ్చును (మెస్సర్స్ వర్టెక్స్ సిన్‌సర్వ్, ఇం.నెం. 1-91-1/ఏ, 1వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ ప్రక్కన, కుషాయిగూడ, హైదరాబాద్-500062, ఫోన్ నెం. 7989276449 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకోవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7979730045 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**
1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 28.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



# వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోరేట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండిరచిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యతు ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి.ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధాన కర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

# భగవంతుడిపై భారం వేయాలి !

జీవితానుభవాలను ఉపయోగించి సాధకుడు ఆనందసాధన చేయవలసి ఉంటుంది. ఆధ్యాత్మిక సాధనలో గురుశిష్య సంబంధాలు మర్కట, మార్జాల కిశోర న్యాయాలుగా భాసిస్తాయంటారు పెద్దలు. కోతి పిల్ల తల్లిని అంటిపెట్టుకుని ఉండగా, పిల్లిపిల్ల తల్లి సంరక్షణలో జీవిస్తుంది. ఆధ్యాత్మిక సాధనలో శిష్యుడు, గురువును సంపూర్ణంగా నమ్మక ముందు మర్కట కిశోర న్యాయంగానూ, నమ్మిన తరవాత మార్జాల కిశోర న్యాయంగానూ అలరారుతాయి. అంటే, సంపూర్ణ శరణాగతి పొందిన భక్తుడి యోగ క్షేమాలు భగవంతుడే చూసు కుంటాడు. కష్టాలు ముంచుకు వచ్చినా భగవంతుడిపై భారం వేసి తనకు కాదు అన్నట్లు జీవించగల కర్తవ్య పరాయణత్వం ఉంటే సుఖసంతోషాలకు లోటుండదు. సాధనలో ఆ మెట్టుదాకా ఎదిగిన తరవాత సాధకుడిని ఏ కష్టాలూ బాధించవు. మిగిలేది అంతటా ఆనందమే! మానవ జన్మ దేవదేవుని ప్రాప్తి కోసం నిర్దేశితమైంది. ఆ భగవత్ ప్రాప్తి కేవలం ఈ భూమిపైనే సాధ్యం. భక్తి ప్రపత్తి, ఆరాధన, ఆర్తి కలగలిపి సేవిస్తే భగవంతుడు మానవులకు ప్రాప్తిస్తాడని ఎందరో విశ్వసిస్తారు. ఆ ప్రాప్తిని అనుభవించి ఆ అనుభవాన్ని సర్వవ్యాప్తం చేయడమే శరణాగతి. అంతరనుభవంతో తాదాత్మ్యం చెందుతూ కీర్తన చేస్తే భగవంతుడు వశం అవుతాడు.



## ఓలా,ఊబెర్, ర్యాపిడోల

# గుత్తాధిపత్యం

### చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
### త్వరలోనే దేశీయంగా క్యాబ్ సర్వీసులు
### కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ :

ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు– వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు–న్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడిరచారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఫ్లాట్ ఫారమ్ అందుబాటు–లోకి తీసుకొస్తున్నట్లు– ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు–లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎలాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతా




యని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు– సర్వీస్ ప్రొవైడ్లంల్గన ఓలా, ఉబెర్, ర్యాపిడో లకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, దిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ– ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ– మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడిరచటం ప్రైవేటు– బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే దిల్లీలో స్టార్ట్ అయ్యాయి.

ఇందులో భాగంగా దిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు–కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

### బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు
### తాత్కాలిక అధ్యక్షుడు యూనస్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ :



బంగ్లాదేశ్ 53వ స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్చిన్న స్ఫూర్తిని భారతదేశం–బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచి పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ–లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

# వినియోగ దారుల హక్కుల పట్ల అవగాహన అవసరం




**వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగ దారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగ దారులకు ఆరు హక్కులు ప్రకటించింది.**

వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోస పోతున్నారు.

**నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసుకుంటున్నాయి.**

వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకు నేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు.

**వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది.**


రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ– జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి.

**జాతీయస్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది.**

నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాల వ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తో పాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగ దారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషిచేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేండ్లకు బదులు నాలుగేండ్లకు కుదించారు. గరిష్ఠ వయస్సు 65 ఏండ్లుగా నిర్ణయించారు.

**రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో, కళాశాల, విశ్వ విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగ దారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియ జేయాలి.**

- రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494



# జగన్ నిర్లక్ష్యం వల్ల పోలవరం ఆలస్యం

- నిర్వాసితులతో చంద్రబాబు సమావేశం
- ప్రాజెక్ట్ పనులపై ఏరియల్ సర్వే



**పోలవరం,మార్చి27(నినాదం న్యూస్):** గత జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పోలవరం నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. 2019లో తిరిగి టిడిపి అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి ప్రాజెక్ట్ పూర్తయ్యేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంకి ఏపీ సీఎం చంద్రబాబు చేరుకుని ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు- చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో 33సార్లు పోలవరం వచ్చి ప్రాజెక్టు పూర్తి చేయడం, పునరావాస కల్పనపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. కానీ, పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. నిర్వాసితులకు రూ. 10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది.. టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2020 కంతా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కూడా పెరిగింది.. పోలవరం కోసం తెలంగాణలో ఉన్న 7 మండలాలను ఏపీలో విలీనం చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత జగన్ పాలనలో డయాఫ్రమ్ వాల్ కొట్టుకు పోయింది.. జగన్ సర్కార్ నిర్లక్షయం వల్ల వందల కోట్ల ప్రజాధానం వృధా అయిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అలాగే, గత ప్రభుత్వంలో పోలవరానికి వచ్చిన డబ్బులు దారి మళ్లించారు.. దాని వల్ల నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇక, ప్రాజెక్ట్ కోసం భూములు ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డారు.. 2027నాటికి పూర్తి స్థాయిలో పునరావాసం కల్పించడమే లక్ష్యంగా పెట్టు-కున్నాం.. పునరావాసం పూర్తయ్యాకనే.. ప్రాజెక్టు నీళ్లు వదిలి పెడతాం.. నిర్వాసితుల ఆదాయం పెరిగే మార్గాలను కూడా కల్పిస్తామన్నారు. నిర్వాసితులు ఇతరుల మాటలు విని మోసపోవద్దు అని సూచించారు. అన్ని డాక్యుమెంట్లు- సరిగ్గా ఉంటేనే కేంద్రం పునరావాసం నిధులు ఇస్తుంది.. దళారులు, మధ్యవర్తులు, దొంగలు లేకుండా నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందని చంద్రబాబు వెల్లడించారు. పోలవరం వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సైతం పరిశీలించారు. ఇక, ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులతో ఏర్పాటు- చేసిన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. గత కొన్నేళ్లగా ఎదురైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబుకి పోలవరం నిర్వాసితులు వివరించారు. అయితే, వరదల సమయంలో ఇల్లు ఖాళీ చేసిన వారిని నాన్ రెసిడెంట్ గా చూపించి పరిహారం ఇవ్వలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి పోలవరం నిర్వాసితులు తెలియజేశారు. గత ప్రభుత్వ హయంలో నిర్వాసితులను తెలంగాణలో కలపాలని రోడ్డెక్కినట్టు గుర్తు చేశారు. తమను ఈ ప్రభుత్వమైన అదుకోవాలని వారు కోరారు.

### కొడాలి నానికి
# జగన్ పరామర్శ

- ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా



**అమరావతి,మార్చి27(నినాదం న్యూస్):** వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని ఫోన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. నానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని నిర్ధారించిన ఏఐజీ వైద్యులు.. వైద్య పరీక్షల్లో గుండె సంబంధిత సమస్యలున్నట్టు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు- వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే ఆపరేషన్ కూడా చేయాల్సి ఉంటు-ందని నాని కుటు-ంబ సభ్యులకు ఏఐజీ డాక్టర్లు సమాచారం ఇచ్చారు. ఇక, డాక్టర్లతో మాట్లాడి కొడాలి నాని అనారోగ్యంపై వాకబు చేసి ధైర్యంగా ఉండాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బంధువులు, సన్నిహితులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో నాని ఆరోగ్యంపై ముందుగా వెల్లడించని వైసీపీ నేతలు.. అయితే, నిన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిరావడంతో హైదరాబాద్ లోని కొండాపూర్ గల ఏఐజీ ఆసుపత్రిలో అతడ్ని జాయిన్ చేశారు. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో కొడాలి నాని చికిత్స పొందుతున్నారు.

# అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్

- బిజెపిలో చేరిన బిక్కవోలు ఎంపిటిసిలు

**కాకినాడ,మార్చి27(నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతూనే ఉన్నాయి.. ఇప్పటికే ఎంపీలు మొదలుకొని.. ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు.. మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, కిందిస్థాయి ప్రజాప్రతినిధులు ఇలా ఎంతో మంది.. పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీల్లో చేరుతున్నారు.. తాజాగా, తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది.. బిక్కవోలులో పలువురు వైసీపీ ఎంపీటీసీలు పార్టీకి రాజీనామా చేసి.. భారతీయ జనతా పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ ఎన్నికల్లో తొస్సిపూడి ఎంపీటీ-సీ సభ్యురాలు తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, రిటర్నింగ్ అధికారి ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.. టీ-డీపీ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి.. నూతన ఎంపీపీ సుమకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో, రాష్ట్రంలో తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. గతంలో వైసీపీ ఎంపీపీ రాజీనామా చేయగా ఆ పదవికి నేడు ఎన్నికలు జరిగిన విషయం విదితమే.. అయితే, అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు ఎంపీపీ స్థానం కోసం.. వైఎస్ఆర్సీపీకి చెందిన పదిమంది ఎంపీటీ-సీలను ప్రలోభాలకు గురిచేసి పార్టీలో చేర్చుకున్నట్టు- బీజేపీ నేతలపై విమర్శలు వినిపిస్తున్నాయి.. కో ఆప్షన్ సభ్యులు ఓట్లతో కలిపి బిక్కవోలు ఎంపీపీ పదవిని బీజేపీ దక్కించుకుంది.. రాష్ట్రంలో బీజేపీ తరపున ఎన్ని-కై-న మొట్టమొదటి ఎంపీపీ స్థానం ఇదే.. తొస్సిపూడికి చెందిన సుమా సూర్య చంద్రారెడ్డి ఎంపీపీగా ఎన్నికయ్యారు.. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కనుసన్నల్లో ఈ వ్యవహారం మొత్తం కొనసాగినట్టు- చెబుతున్నారు.. ఎన్నికకు కొద్దిసేపటి ముందే బీజేపీ లో చేరి ఎంపీటీసీలు కండువాలు మార్చుకున్నారు.

# హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు

- కాశీనాయన ఆలయాన్ని కూల్చేస్తే చర్యలేవి
- ఎక్స్ వేదికగా జగన్ తీవ్ర స్పందన



**అమరావతి,మార్చి27(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆలయాల కూల్చివేతలు, హిందూధర్మంపై కొనసాగుతున్న దాడులపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అని జగన్ ప్రశ్నించారు. ఇక, అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేతతో పాటు- వాటి తొలగింపుపై 2023 ఆగస్టు 7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది అని మాజీ సీఎం జగన్ తెలిపారు. కానీ, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన మాట వాస్తవం కాదా?.. ఈ అంశంపై అప్పటి కేంద్ర మంత్రికి నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్ర పరిధిలో ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని కోరాను.. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్య కూడా తీసుకోలేదు.. ఆలయాల పట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణ పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది అని జగన్ తెలిపారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది అని వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. అయితే, డిప్యూటీ-సీఎం పర్యవేక్షణలో ఉన్న పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన దాడి చేశారని మండిపడ్డారు. ఇక, ఈ కూటమి ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీ-టీ-డీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశీనాయన క్షేత్రంలో గుడి కూల్చివేశారని జగన్ తెలిపారు.

# ఏపీలో 28 ఎంపిపీ, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు

- కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ
- ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ్గకుండా 144 సెక్షన్



**అమరావతి, మార్చి27(నినాదం న్యూస్):** ఏపీలో స్థానిక సంస్థల స్థానాల 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశముంది. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకుమారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు. ఇప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా.. అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బిక్కవోలు మండలం బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. ఏపీలోనే తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ గెలిచారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తేతలి సుమను అభినందించారు. కడప జిల్లాలో ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైసీపీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ చైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనకాపల్లి జిల్లాలో సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న చొక్కాకుల గోవింద్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. దానికి ఈ రోజు ఎన్నిక జరుగుతోంది. దీంతో ఎంపీటీసీలు జనసేన అభ్యర్థి మామిడి లక్ష్మిని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ మండల ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైసీపీ 13 గెలిపోందగా టీడీపీ ఒకరు గెలుపొందారు. వైసీపీ నుండి ఒకరు టీడీపీలోకి చేరారు. దీంతో ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు, వైసీపీకి 12 మంది సభ్యులు ఉన్నారు.

ఇక్కడ ఎన్నికపై ఉత్కంఠత నెలకొంది. ఏలూరు జిల్లాలో కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీటీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

## కోరం లేక గ్రామసభ వాయిదా



**మంగపేట, మార్చి 26 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని చుంచుపల్లిలో ఇసుక ర్యాంపు నిర్వాహణ కోసం గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభ వాయిదాపడింది. చుంచుపల్లి గ్రామంలోని రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీలలో ఇసుక రీచ్ నిర్వహణ కోసం సొసైటీని గుర్తించడం కోసం చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెసా గ్రామ సభకు ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్, ఎంపీఓ ఎం.మమత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చుంచుపల్లి గ్రామంలో మొత్తం 621 మంది గిరిజన ఓటర్లు ఉండగా గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభకు 63 మంది మాత్రమే హాజరయినట్లు చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామ సభ నిర్వహించాలంటే గ్రామంలోని గిరిజన ఓటర్లలో మూడవ వంతు ( 209 )మంది హాజరు కావాలి. దీంతో కోరం లేకపోవడంతో నిభందనల ప్రకారం గ్రామ సభను వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## దర్శకుడు రమేష్ సోదరి మృతి

### -సంతాపం తెలిపిన డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి, మార్చి27(నినాదం న్యూస్):** టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి గురువారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి మాదాసు సత్యవతి హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డాను. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి కుటుంబంలోని ఇతర సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా సమయం గడిపిన జ్ఞాపకాలు ఉన్నాయి. సత్యవతి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

## మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

### -ఆగ్రహం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు
### -ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్

**అమరావతి, మార్చి27(నినాదం న్యూస్):** తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

# 2027 నాటికి పోలవరం పూర్తి

- నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం
- ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు
- కూటమి అధికారంలోకి వచ్చాక 829 కోట్లు జమ
- పోలవరం నిర్వసితులతో సిఎం చంద్రబాబు
- పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక

**ఏలూరు,మార్చి27(నినాదం న్యూస్):** ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన నిర్వాసితులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం నిర్వాసితులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు- జమ చేశామని తెలిపారు.. 2019లో తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాందని తెలిపారు.. 400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ .990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం అని వెల్లడించారు. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని.. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.. పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. వందేళ్లలో రెండువేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్ళింది.. 1940లో ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారు.. అది సాధ్యం కాక ధవళేశ్వరం కట్టారు.. 2004లో పనులు ప్రారంభం అయిన లిటిగేషన్ లో పడింది.. విభజ చట్టంలో పోలవరం అంశం ఉండటంతో నిర్మాణం సాధ్యం అవుతుందని నమ్మకం వచ్చింది.. కేంద్రం అపుడు ఇప్పుడు చాలా సాయం అందించింది.. 2019నాటికి 73శాతం పనులు పూర్తి చేశాం.. గిన్నీస్ రికార్డు స్థాయిలో కాంక్రీట్ పనులు చేశాం.. 22 సార్లు నేరుగా, 88 సార్లు వర్చువల్ గా ప్రాజెక్టు రివ్యూలు చేశాం.. కానీ, ఇపుడు ప్రాజెక్టు చూస్తుంటే బాధగా ఉంటుంది.. ఎలా ఉండాల్సిన ప్రాజెక్టు ఎలా తయారు చేశారు.. తెలియని తనం, అహంభావంతో ప్రాజెక్టు సర్వ నాశనం చేశారని ఫైర్ అయ్యారు.. ఇకపోతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశిరచిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు సీఎం.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశిరచిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని, రైట్ మెయిన్ కెనాల్ కనెక్టివిటీలను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హోటల్స్ ఏర్పాటు-చేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు-, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కడప గెలుపుతో సంబరాలు వద్దు



- రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం
- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**కడప,మార్చి27(నినాదం న్యూస్):** కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కై-వసం చేసుకుంది.. దీనిపై స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. హాట్ కామెంట్స్ చేశారు.. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి లాగా ఎన్నికలు జరగకుండా రౌడీయిజం, పోలీస్ ఇజంతో ప్రవర్తించలేదన్నారు. మా ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయింది.. మేం ఎక్కడ కూడా ఏ మున్సిపల్ చైర్మన్, జడ్పీ చైర్మన్, ఎంపీపీని దించేందుకు మా నాయకత్వం కానీ, మేము కానీ ముందుకు రాలేదన్నారు.. ఉమ్మడి కడప జిల్లాలో జడ్పీ చైర్మన్ దక్కించుకున్నామంటూ వైసీపీ వారు కేకులు కోసుకోవడం, దండలు వేసుకోవడం వంటివి చేస్తూ హడావిడి చేస్తున్నారు.. ఉమ్మడి కడప జిల్లాలోని 50 జడ్పీటీసీలు రాజీనామాలు చేసి ఈరోజు ఎన్నికలకు వస్తే ఎవరు గెలుస్తారో తెలుస్తుందంటూ.. వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.. వైసీపీ వాళ్లు వాళ్ల కుర్చీల కోసం వాళ్లే కొట్లాడుకొని తెలుగుదేశంపై మేం యుద్ధం చేసి జడ్పీ చైర్మన్ ను కైవసం చేసుకున్నామంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి... త్వరలో అన్ని స్థానాల్లో కూటమి ప్రభుత్వం పోటీ చేస్తుంది.. గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎలా గెలిచారో ఆ విధంగా స్థానిక సంస్థలలో కూటమి అభ్యర్థులు కూడా అత్యధిక మెజార్టీతో గెలుస్తారనే నమ్మకాన్ని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెలిబుచ్చారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

- నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేష్ కుమార్



**ఖమ్మం, మార్చి 27( నినాదం న్యూస్):** సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు.

దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్‌లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకోని లబ్ధిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు.

**-మహిళా సంఘాల ద్వారా త్వరలో పెట్రోల్ బంకు లు ఏర్పాటు.**

మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హెటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గతంలో ఖమ్మం జిల్లాలో ఉన్న 37 ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 137 కు పెంచడం జరిగిందని అన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉందని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరైన రెక్కల రామక్క ట్రస్ట్ బోర్డు వ్యవస్థాపకులు



**ఆళ్లపల్లి మార్చి 27 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతి జిన్నెలగూడెం గ్రామానికి చెందిన కొమరం నరసింహారావు దొర, ఆదివాసీ నాయకుడు గత ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందిన సంగతి విధితమే. గురువారం వారి దశదినకర్మలకు ఆళ్లపల్లి మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు, మంగపేట మాజీ ఎంపీపీ, రెక్కల రామక్క ట్రస్ట్ బోర్డు వ్యవస్థాపకులు చైర్మన్ కొమరం రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం దశదినకర్మలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య,పడిగ సమ్మయ్య, సుతారి కృష్ణ, కొమరం ప్రభాకర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, టీచర్ కొమరం రాంబాబు, ఒకేషనల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ కీసరి రమేష్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, స్టాఫ్ నర్స్ సమ్మక్క, ఏఎన్ఎం సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి



**ఖమ్మం, మార్చి27( నినాదం న్యూస్):** అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని రాష్ట్ర అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకులు యర్రాబాబు, తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల కమిటీ సమావేశం గురువారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తాటి వెంకటేశ్వర్లు, యర్రాబాబు మాట్లాడుతూ 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు ఉంటాయని నమ్మించారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు రూ.5వేల కోట్లు వసూలు చేసి ప్రజల సొమ్ముతో పలు కంపెనీలు ప్రారంభించారని, స్థలాలు కొన్నారని, రిసార్ట్స్ నిర్మించారని వారు తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు నగదు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ చేతులెత్తేసిందన్నారు. బాధితులు ఆందోళన చేయడంతో కంపెనీకి సంబంధించిన బాధ్యులను అరెస్టు చేసి ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నాయని వారు ఆరోపించారు. అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన తెలంగాణ ప్రజల సొమ్ము రూ.500 కోట్లు ఉంటుందని అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రిని కలిసినప్పుడు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని దానిని నిలబెట్టుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు మేకల శ్రీనివాసరావు, ఇటికాల రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు ఎన్. సునీత, వీరబ్రహ్మాచారి, ఎసి పాషా, లక్ష్మీ నారాయణ, సతీష్, రాజు, కృష్ణయ్య, లక్ష్మి, అనసూర్య, రమాదేవి, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎల్లమ్మ బోనాలు



**ఆళ్లపల్లి, మార్చి 27 (నినాదం న్యూస్):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని గౌడులు, గ్రామ ప్రజలు తమ కుల దైవమైన ఎల్లమ్మకు బోనాలు నిర్వహించారు. సంప్రదాయ ప్రకారం ఉదయం రజకులు ఇంటి ముందు మామిడి, వేప తోరణాలు కట్టారు. మహిళలు ఒక్కపొద్దులతో బోనాలు, నైవేద్యం తయారు చేసి డప్పు వాయిద్యాలు, శివశక్తుల పూనకాలతో ఎల్లమ్మ గుడికి బోనాలు తీసుకెళ్లి సమర్పించారు. పాడిపశు సంపద, పిల్లాపాపలను చల్లంగా చూడాలంటూ ఎల్లమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీం జై సంవిధాన్ సన్నాహక సమావేశం



**నిజామాబాద్ ప్రతినిధి , మార్చి 27 (నినాదం న్యూస్) :** నగరంలోని 47,48,49 డివిజన్ల కోఆర్డినేటర్ బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ ఆదేశానుసారం రాష్ట్ర కాంగ్రెస్ చేపడుతున్న జై బాపు జై భీం జై సంవిధాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. గురువారం గంగపుత్ర సంఘము నాగేంద్ర మందిరం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి తాహెర్ బిన్ హందాన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమ సరళి గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ జనరల్ సెక్రటరీ బింగి మధు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు వినయ్, మాజీ జెండా గుడి చైర్మన్ నాని, కరాటే రమేష్, రాజు ,పరమేశ్వర్, ఆకుల వెంకటేష్, ఆమ రాజు, ఆకుల మహేందర్, అరుణ్, శంకర్ , బోటి వినోద్, సాయి కిరణ్, సయ్యాజీ, అమీర్, ఇమ్రాన్, ముదస్సిర్, సుదర్శన్, విక్కీ, మహేష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెలించాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్



**దమ్మపేట, మార్చి 27(నినాదం న్యూస్):** భద్రాచలంలో ఆరంతస్తుల భవనం కుప్పకూలి ప్రమాదంలో మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము, ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరు వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గ్రామపంచాయతీ ఈవో ను సస్పెండ్ చేసి సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ, మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. భక్తి ముసుగులో కోట్ల రూపాయలు దండుకుంటున్న శ్రీపతిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## క్రైస్తవులపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి



**సత్తుపల్లి, మార్చి 27 (నినాదంన్యూస్):** సోషల్ మీడియాలో, పేస్ బుక్ లలో క్రైస్తవులపై ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెడుతూ, మత విద్వేషాలను రెచ్చగొడుతూ, పాస్టర్ ప్రవీణ్ మరణం పై భూతాలతో పెట్టిన పోస్టును నిరసిస్తూ పట్టణంలో క్రైస్తవ సమాజం సేవకులు, క్రైస్తవ యువత ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ కిరణ్ కి వినతిపత్రం అందజేసారు.

## బీసీల హక్కుల సాధనకై ఛలో ఢిల్లీ

### కరపత్రాలను ఆవిష్కరించిన బీసీ నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి , మార్చి 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ తేదీన తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రాలను నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీల హక్కుల సాధనకై బీసీల పోరు గర్జనకు పిలుపునిచ్చిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మేమెంతో మాకంత వాటా అనే నినాదంతో ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీల పోరు గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పోస్టర్లను నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆంజనేయులు, గంగాకిషన్, రవీందర్,దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, శ్రీలత, చంద్రమోహన్,చంద్రకాంత్,దారం భూమన్న, బాలన్న, అజయ్,వాసం జయ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు ఘాట్ రోడ్డుపై ప్రమాదం ఒకరి మృతి

**మల్యాల ,మార్చి 27 (నినాదం న్యూస్):** కొండగట్టు ఘాట్ రోడ్డుపై ప్రమాదం ఒకరు మృతి చెందారు .మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన శివరాత్రి లింగయ్య తన కుటుంబ సభ్యులు సమీప బంధువులతో గురువారం ఉదయం కొండగట్టుకు చేరుకొని దేవుడి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణం అయినారు. వీరు ప్రయాణిస్తున్న టాటా ఏసీ ట్రాలీ నెంబర్ టిఎస్ 19 టి ఏ 10 22 గల వాహనం టాప్ పైన శివరాత్రి సాయి కృష్ణ (17 ) అలాగే సంపంగి ప్రేమ్చంద్ ఎక్కి ప్రయాణిస్తుండగా వాహనం నడిపే గొల్లేన విజయ్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఘాట్ రోడ్లో స్పీడ్ బ్రేకర్ రావడం వల్ల బ్రేక్ వేయడంతో సాయి కృష్ణ, ప్రేమ్చంద్ వాహనం పై నుండి కింద పడగా తీవ్ర గాయాలు కాగా బాధితులను కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ సాయి కృష్ణ మధ్యాహ్నం 12:30 నిమిషాలకు చనిపోయినాడు.

మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని ఎస్ఐ వివరించారు.

# ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంసనీయం

- ఆర్టీసీ సిబ్బందికి ఆర్థిక ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు
- బస్సు డిపోలో ఆర్టీసీ సిబ్బందికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి 27( నినాదం న్యూస్):** ప్రజల జీవన వ్యవస్థ సజావుగా జరిగేందుకు కృషి చేస్తున్న ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంసనీయమనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. గురువారం ఖమ్మం బస్సు డిపోలో ఆర్టిసి సిబ్బందికి జిల్లా కలెక్టర్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, శరీరంలో రక్తం ఎంత ముఖ్యమో ప్రజలకు సేవలు అందించే ఆర్టిసి కూడా అంతే ముఖ్యమని, ప్రజలకు చాలా సేవలను ఆర్టిసి కార్మికులు అందిస్తున్నారని, వీరి కృషి ఫలితంగా నేడు విద్యార్దులకు విద్య, మహిళలకు ఉపాధి అవకాశాలు, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందుతున్నాయని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు.డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడి పని చేస్తున్నారని, ప్రస్తుత వేసవి కాలంలో వారికి ఉపయోగపడే విధంగా జిల్లా యంత్రాంగం తరుపున 650 బాటిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆర్టిసి కార్మికుల పిల్లల చదువులు, డిపోలో ఇతర సౌకర్యాలు, ఇబ్బందులను తమ పరిధి మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. సమాజంలో మనం ఎంత బాగా పని చేసినా గుర్తింపు రాదని, మనం లేని సమయంలో లోటు బాగా తెలుస్తుందని, అటువంటి విభాగాల్లో ఆర్టిసి ఒకటని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఉన్న సమస్యలను డిపో మేనేజర్ కు అందించాలని, జిల్లా పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఆర్టిసి కార్మికులందరికీ ఫైనాన్షియల్ ప్లానింగ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ప్రత్యేకంగా పంపి శిక్షణా తరగతులు ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. మహిళా కండక్టర్లు, సిబ్బందికి మార్గ మధ్యంలో ఉన్న అవసరమున్న చోట పెట్రోల్ బంక్ లలో ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఆపరేషన్స్, మెకానికల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య, డిపో మేనేజర్ దినేష్ కుమార్, డ్రైవర్లు, కండక్టర్, సిబ్బంది, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి

### - విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి27( నినాదం న్యూస్ ):** వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం బుర్హాన్ పురం పాత డిఆర్డిఏ ఆఫీసు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నూతనంగా విజయ డెయిరీ పార్లర్ ప్రారం భించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన పాల పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని, విజయ డైరీతో సమన్వయం చేసుకుంటూ పాడి రైతులు నుంచి పాల సేకరణ చేసి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డెయిరీ పార్లర్ నిర్వాహకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు సహకారం అందిస్తామని అన్నారు.వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాలను ఉపయోగించి నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డి.డి. మోహన్ మురళీ, డిస్ట్రిబ్యూటర్లు నరేష్, జగదీష్, విజయ డెయిరీ పార్లర్ నిర్వాహకులు మదార్, ఉన్నారు.

# ఖమ్మం నగరంలో రంజాన్ తోఫా పంపిణీ

- లౌకికవాదం ప్రమాదంలో పడింది
- డాక్టర్ షేక్ రెహానా బేగం, నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం మార్చి 27( నినాదం న్యూస్):** దేశంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశ విశిష్టతకు నిదర్శనంగా వున్న లౌకికవాదం ప్రమాదంలో పడింది అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, నగర ప్రముఖ డాక్టర్ షేక్ రెహానా బేగం ఆందోళన వ్యక్తం చేశారు . సిపిఎం పార్టీ ఖమ్మం వన్ టౌన్ పరిధిలోని 23వ డివిజన్ లో రంజాన్ సందర్భంగా పెద్ద ఎత్తున తోఫాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాల టెక్నాలజీ, సైన్స్ సహాయంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంటే బీజేపీ పాలనాలోని భారత దేశం మాత్రం మతం, కులం పేరుతో దేశాన్ని భ్రష్టు పట్టించే పనిలో బీజేపీ నాయకులు తలమునకలై ఉన్నారు అని ఆరోపించారు. కరోనా సమయంలో పేద ప్రజలను ఆదుకునేందుకు కేరళ ప్రభుత్వం ఉచితంగా అన్ని నిత్యావసర వస్తువులు అందజేశారు అని కానీ మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు రుణ మాఫీ చేసే పనిలో వుంది అని ఆరోపించారు. లౌకికవాద భారతదేశాన్ని ఒక మతోన్మాద దేశంగా మార్చడానికి బీజేపీ, %తీం౦%, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అని దేశ ప్రజలు వీరి ఆగడాలపై జాగ్రత్తగా వుండాల్సిన అవసరం కనిపిస్తోందని అని తెలిపారు. వేల సంవత్సరాల నుండి భారత దేశంలో అన్ని మతాల వారు భాయ్ భాయ్ గా కలిసి వున్నారని కానీ ఇప్పుడు బీజేపీ అధికారంలోకి వచ్చాన తర్వాత మత ఘర్షణలు బాగా పెరిగాయి అని విమర్శించారు. రాబోయే కాలంలో దేశాన్ని ఐక్యంగా వుంచి లౌకిక ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకొనిపోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు జబ్బర్, మీరా సాహెబ్, వన్ టౌన్ కార్యదర్శి నాగులు మీరా, నాయకులు తంగిరాల శ్రీకాంత్, హరీష్ , బేగం, అజితా, రవి, నాగేశ్వరరావు, సుధాకర్, జగన్ మోహన్ రావు, సత్తార్, ప్రసన్న పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఓపెన్ ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షల నిర్వహణ
- ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, మార్చి27( నినాదం న్యూస్):** తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఓపెన్ పదవ తరగతి పరీక్షలు రాసే 655 మంది అభ్యర్థులకు 4 పరీక్షా కేంద్రాలు, 898 మంది ఇంటర్ అభ్యర్థులకు మరో 4 పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు 8 సిట్టింగ్ స్క్వాడ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎవరికి అనుమతి లేవని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ గది నందు సీసీ కెమెరా ఏర్పాటుకు జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపుకు తగిన బందోబస్తు కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్. 163 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ షాపులు మూసి వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం అత్యవసర మందుల కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా, పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టాలని అన్నారు.పరీక్షలకు సంబంధించిన సమాధాన పత్రాలు పోస్టల్ శాఖ ద్వారా డి.ఆర్.డి.సి. సెంటర్‌కు పంపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర వర్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఓపెన్ స్కూల్ జిల్లా కన్వీనర్ పాపారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన స్పార్క్ స్కూల్ విద్యార్థి



.మహాముత్తారం, మార్చి 27, (నినాదం న్యూస్): నవోదయ పాఠశాలల్లో 2025-26విద్యా సంవత్స రానికి 6వ తరగతి ప్రవేశా నికి నిర్వహించిన పరీక్షల ఫలితాల్లో జయశంకర్ భూ పాలపల్లి జిల్లా మహాము త్తారం మండలం సింగారం గ్రామానికి చెందిన పెద్ది నీతిహస్ అనే విద్యార్థి ఎంపికయ్యాడు. మహాముత్తారం మండలం బోర్లగూడెంలోని శ్రీ స్పార్క్ స్కూల్ పాఠశాలలో చదువుతున్న నీతిహస్ ఇటీవల జరిగిన నవోదయ పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల ఫలితాలు ప్రకటించగా నీతిహస్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం తెలిపారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థి నీతిహస్‌ను పాఠశాల ఉపాధ్యాయులతోపాటు గ్రామస్తులు అభినందించారు.

## ఉద్యమ నాయకుడు మందులకు మంత్రి పదవి ఇవ్వాలి



.నూతనకల్ మార్చి 27నినాదం న్యూస్: తెలంగాణ ఉద్యమ నాయకుడు, దళిత బిడ్డ ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని గురువారం నూతనకల్ కేంద్రంలో మాజీ ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధనలో పోరాటాల గడ్డమీద 20 సంవత్సరాలు పైగా ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని పొంది నియోజకవర్గ ప్రజలకి అండగా నిలుస్తున్నాడని మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే అన్ని రంగాల్లో తుంగతుర్తి వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వృద్ధాశ్రమానికి సుఖినోభవంతు ఫౌండేషన్ ఆసరా



చింతపల్లి, మార్చి 27 (నినాదం న్యూస్) మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమానికి సుఖినోభవంతు ఫౌండేషన్ ఆసరాగా నిలిచి, పలు సదుపాయాలు కల్పించడం పట్ల పలువురు అభినందించారు. ఆశ్రమంలోని వృద్ధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సదుపాయం కోసం పైపులైను, ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఆశ్రమ ప్రహరీ గోడకు కావలసిన గేటును సమకూర్చారు. గేటు నిర్మాణం కోసం గురువారం 15వేల రూపాయలు చెక్కును ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ సొల్లేటి శంకరాచారికి సుఖీభవ ఫౌండేషన్ చైర్మన్ ఎస్. రత్నప్రభ అందజేశారు. అనంతరం ఆశ్రమం లోని వృద్ధులతో ఆమె కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విజయ రెడ్డి, ఇలా సాగరం మాధవి, లత, ఆశ్రమ ప్రెసిడెంటు ఎస్. భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి, మార్చి 27(నినాదం న్యూస్):** మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి ముత్తయ్య , కళమ్మ ల కుమారుడు జంగయ్య ,కవిత ల వివాహ వేడుకల్లో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ , పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి లు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సొనగంటి గోవర్ధనాచారి,పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి, మద్రు రామారావు,ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల కృష్ణ యాదవ్,మద్రు రామారావు,కాయితి బచ్చిరెడ్డి,రమావత్ కొండల్ నాయక్,సిమర్ల రాములు,రమావత్ మాంత్య నాయక్,వీరమల్ల వెంకటయ్య,ఉడుత శంకర్,సివర్ల ఆంజనేయులు,సిమర్ల అనిల్,మాదగోని మోహన్ గౌడ్,ఉడుత వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



**.కోదాడ,మార్చి 27(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని సంకల్ప హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో కోదాడ మండల పరిధిలోని కూచిపూడి రెవిన్యూ తండ గ్రామ శివారులో గల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు మెడికల్ క్యాంప్ గురు వారం నిర్వహించారు. డా. అపూర్వ గుప్త ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన అన్ని రకాల స్త్రీ సంబంధ సమస్యలపై అవగాహకల్పించారురు. ఈ సందర్భంగా డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ... మహిళలకు వచ్చే వివిధ రకాల స్త్రీ సంబంధ సమస్యలు పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. వివిధ రకాల జాగ్రత్తలు తీసుకోవడం వలన కొన్ని రకాల సమస్యలను దూరం చేయవచ్చు అని తీసుకుని ఆహార నియమాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్వీ ప్రసాద్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అశ్విని సంకల్ప హాస్పిటల్ మేనేజర్ రంజిత్ కుమార్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో

## స్వామి వారి ఒడిబియ్యంతో భక్తులకు అన్న సంతర్పణ



**చౌటుప్పల్ మార్చి 27(నినాదం న్యూస్) :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వామివారి ఒడిబియ్యం వండి భక్తులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. దీనిలో భాగంగా దేవస్థాన కమిటీ స్వామివారి ఒడిబియ్యాన్ని వండి భక్తులకు అన్నసంతార్పణ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం,ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్,గౌరవ అధ్యక్షుడు గుజ్జులా సురేందర్ రెడ్డి,గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్, బడుగు మాణిక్యం,కమిటీ సభ్యులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఉష్కాగుల శ్రీను, ఉదరి శ్యామ్,ఎలుకరాజు మల్లేష్ (నాగరాజు),కానుగు శేఖర్,తూర్పునూరి మల్లేష్ గౌడ్,తూర్పునూరి నరసింహ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,నకరకంటి శ్రీశైలం, చెవగొని మహేష్ గౌడ్,ఉయ్యాల పల్లవి,బడుగు పద్మ, ఉదారి యాదయ్య,నల్ల గణేష్ యాదవ్, మరియు అన్నదానం పోషకులు ప్రియాంక హాస్పటల్ శ్వేత ప్రియాంక సుధీర్,బాల్యం వెంకటచలపతి, నాంపల్లి శ్రీను, ఉదరి మరయ్య, చెవగొని రమేష్ గౌడ్, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆలయం అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

## గ్రోమోర్ ద్వారా రైతులకు బీమా



**నూతనకల్ మార్చి 27(నినాదం న్యూస్):** ప్రతి ఒక్క రైతుకి మండల కేంద్రం లోని గ్రోమోర్ ఐసిఐసిఐ బ్యాంక్ ఒప్పందంతో రైతులకు వ్యక్తిగత భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం గ్రోమోర్ డీజిఓ బొడ్డుపల్లి అంజయ్య తెలిపారు. సామాన్య రైతులకు 18 నుండి 65 సంవత్సరల వరకు అర్హులని 100 రూ చెల్లిస్తే ఒక సంవత్సరం కాలం ఉంటుందని పిడుగు,పాము, విద్యుత్, రోడ్డు ప్రమాదం... నాలుగు విధాలుగా ప్రమాదం జరిగి మరణిస్తే 2 లక్షల రూపాయలు గ్రోమోర్ ద్వారా చెల్లిస్తామని తెలిపారు.ఈ సద్వినియోగం ప్రతి రైతు చేసుకోవాలని కోరారు.

## కొనసాగుతున్న వాయిదాల పర్వం

**మంగపేట, మార్చి 27 (నినాదం న్యూస్):** మండలంలో ఇసుక రీచ్ ల నిర్వాహణ కోసం సొసైటీలను గుర్తించడానికి ఆయా గ్రామాలలో నిర్వహించాల్సిన పెసా గ్రామ సభలు వాయిదా పడుతున్నాయి. మండలంలో కత్తిగూడెం, మల్లూరు, గొల్లగూడెం, చుంచుపల్లి, వాడగూడెం గ్రామాలలో ఇసుక రీచ్ల నిర్వాహణ కోసం ఆయ గ్రామాలలో పెసా గ్రామ సభలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆయా గ్రామాలలో ఏ రోజు గ్రామ సభ అనేది షెడ్యూల్ కూడా ప్రకటించి మీడియాకు సైతం సమాచారం ఇచ్చారు. కాగా మల్లూరు, గొల్లగూడెం, వాడగూడెం , కత్తిగూడెం గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించాకుండానే వాయిదాపడు తున్నాయి. కేవలం ఒక్క చుంచుపల్లిలోనే కోరం లేక పోవడంతో పెసా గ్రామ సభ వాయిదా పడింది. మిగిలిన గ్రామాలలో పెసా గ్రామ సభలు వాయిదా పడడం వెనుక ఉన్న మతలబు ఏంటో అర్థం కావడం లేదని ఆయ గ్రామాలకు చెందినా వారు అంటున్నారు.

# ఆహార ఉత్పత్తిలో భారత దేశం భవిష్యత్‌లో అగ్రభాగాన నిలుస్తుంది

- వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది
- వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





.వనపర్తి ప్రతినిధి, మార్చి 27(నినాదం న్యూస్) : ఆహార ఉత్పత్తిలో భారతదేశం భవిష్యత్తులో అగ్ర భాగాన నిలుస్తుందని, వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ని పెద్దగూడెం రోడ్డులో ఉన్న వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వసతుల విషయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చారు. రాబోవు కాలంలో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని, ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నేను వ్యవసాయ పక్షపాతినని, వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని చెప్పారు. అందుకోసం 20ఎకరాల స్థలం కేటాయించి అన్ని వసతులతో అ ద ్ భ ుత వ ై న కళాశాల నిర్మించాలని కృషి చేశామని కానీ దురదృష్టం ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేషమైన మార్పులు తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందని అన్నారు.విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శరణ్య అనే విద్యార్థి మాట్లాడుతూ మీ కృషివల్ల మేము ఇక్కడ చదువుకుంటున్నామని లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, విజయ్ కుమార్, ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, బాగ్యరాజ్, శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీరు, రోడ్ల సౌకర్యాలపైన దృష్టి



**చెన్నూర్ మార్చ్ 27 (నినాదం న్యూస్):** చెన్నూరుమండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్లో భాగంగా పలు గ్రామాలు వార్డుల్లోని తిరిగి ప్రజలను వారి అవసరాలను అడిగితెలుసుకున్నారు. ముందు చూపు ప్రణాళికతో వెనుకబడి ఉన్న గ్రామాల్లోని ఎస్సీ కాలనీలు అభివృద్ధి పదంలో ముందుకు వెళ్లేలాగా రోడ్లు, డ్రైనేజీ,ఎస్సీ కాలనీలలో మంచినీటి సౌకర్యం కోసం బోర్లను వే యించారు. చెన్నూరు మండలంలోని 30 గ్రామాలలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ,వాటర్ సదుపాయాల వంటి అభివృద్ధి పనులను చేపట్టారు. అందుకోసం ఎన్ ఆర్జిఎస్.సిఎస్ఆర్,ఈజీఎస్,డీఎంఎఫ్టి నిధులలను మంజూరు చేసినారు.ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి,ఎంపీ వంశీకృష్ణ ఆదేశాల మేరకు గ్రామాలలో ఇప్పటికే కొన్ని పనులు పూర్తికాగా,మరి కొన్ని పనులనుచేపట్టారు. మండలంలోని బావురావుపేట, ఎర్రగుంటపల్లె, సుందర్శాల,వెంకంపేట,ఓతుకులపల్లె గ్రామాల్లోనీ ఎస్సి కాలనీలో తాగునీటి సమస్య ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే వివేక్ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆయా గ్రామాల్లో ఐదు బోర్లను మంజూరు చేసి ఆ గ్రామాల ప్రజల కు నీటి సౌకర్యాన్ని కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.స్పందించిన అధికారులు వెంటనే ఐదు బోర్లను వేయించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. అందుకు గ్రామస్థులు హర్షంవ్యక్తంచేస్తూఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి,ఎంపీవంశీకృష్ణలకు కృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## రామచంద్రనాయక్‌కు మంత్రిగా అవకాశం కల్పించాలి

- మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్



**డోర్నకల్/మరిపెడ మార్చ్ 27(నినాదం న్యూస్):** లంబాడి సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు.మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో తమ లంబాడ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుకుంటున్నాము,రాష్ట్రంలో 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాల్సిందే,త్వరలో మంత్రి మండలి విస్తరణ జరగనున్న నేపథ్యంలో మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల పైచిలుకు మెజారిటీ తో గెలుపొందన్నారు.

## పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి : కాంగ్రెస్ నాయకులు



**కోదాడ/అనంతగిరి, మార్చి 27(నినాదం న్యూస్):** ఏటువంటి అవినీతి మరక అంటని మహిళ నేత, పార్టీకి మూడు దఫాలుగా విస్తృతమైన సేవలను అందిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో కృషి చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉన్నత చదువులు చదివి, రాజకీయాలకు వచ్చి పార్టీకి కష్ట కాలంలో వెన్నుగా ఉండి అధికారంలో లేకపోయినా కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పలా కాపాడిన నేత పద్మావతి రెడ్డి అని కొనియాడారు. నిత్యం అభివృద్ధి కోసం పరితపించే మహిళ నేత పద్మావతి రెడ్డి అని, పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇస్తే జిల్లా మరింత అభివృద్ధి పథంలోకి దూసుకు వెళుతుందని,.1962 నుండి నియోజకవర్గం ప్రజలు కోదాడ నుండి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న నేతలు ఎవరూ కూడా మంత్రి పదవి దక్కించుకోలేదని, తప్పనిసరిగా ఈసారి కాంగ్రెస్ అధిష్టానం కోదాడ నుంచి ప్రాతినిధ్య వహిస్తున్న పద్మావతి రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి కోదాడ ప్రజల చిరకాల కల నెరవేర్చాలని కోరారు. మంత్రి పదవి ఇచ్చి మహిళ నేతకు సముచిత స్థానం కల్పించాలన్నారు

## కోదాడలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం

### -డిఎస్పి శ్రీధర్ రెడ్డి



**కోదాడ,మార్చి 27(నినాదం న్యూస్):** కోదాడలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక వేడుకలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నుంచి రాష్ట్రస్థాయి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు, పీఈటీలకు,కార్యక్రమ నిర్వహణ కన్వీనర్ల ను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ప్రభుత్వానికి ఎంతో కాలం సేవలందించి పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య మాట్లాడుతూ కోదాడ పెన్షనర్ల సంఘం అనేక కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని కోదాడ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు అనుసరిస్తున్నారని తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోకుండా పెన్షనర్లు సంఘంలో చేరి సామాజిక సేవా కార్యక్రమల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ రెడ్డిని శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్చి నెలలో జరుపుకునే పెన్షనర్ల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య కార్యదర్శి సుబ్బయ్య రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని రంగారావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, సోమయ్య, రఘు వరప్రసాద్, శోభ , భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.....

## పగడాల ప్రవీణ్ మృతి పై ఏపీ ప్రభుత్వం స్పందించాలి




**డోర్నకల్/మరిపెడ మార్చ్ 27(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గం నుండి అలాగే మరిపెడ పాస్టర్స్ అందరూ కూడా ఏకమై ప్రభుత్వ అతిథి గృహము ముందు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఫాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానస్పద మృతిపై నిరాశనను తెలియజేస్తూ ఏపీ ప్రభుత్వం పాస్టర్ ప్రవీణ్ మృతిపై త్వరితగతిన విచారణ చేసి హత్యనా? రోడ్డు యాక్సిడెంట్ అనేది ఎంక్వయిరీ చేసి నిజ నిర్ధారణ తెలియజేయాలన్నారు... జరిగిన యాక్సిడెంట్ హత్యగానే ఎక్కువగా అనుమానాలు వచ్చే విధంగా ఉన్నాయని,కావున ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు... పగడాల ప్రవీణ్ మృతి చాలా బాధాకరమని,క్రైస్తవ సమాజం కోసం ఎనలేని కృషి చేసి మృతి చెందడం చాలా బాధాకరమని ఆ కుటుంబానికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం పగ డాల ప్రవీణ్ మృతిపై నిఘా నిర్ధారణ తెల్చ కుంటే ఉద్య మాలు తీవ్రతరం అవుతా యని,కావున ప్రభు త్వంపై చెడ్డ పేరు లేవనెత్తకుండా శాంతి మార్గంలోనే నిరసనను తెలుపుతున్నా మన్నారు.మండల ప్రెసిడెంట్ దావీద్, వైస్ ప్రెసిడెంట్ దేవరాజ్, జనరల్ సెక్రటరీ దేవా,ట్రెజరర్ రాజేష్, పాస్టర్లు సహాయం, ఉపేందర్ పాల్ జాయింట్ సెక్రటరీ,భాస్కర్,రామాచారి,ఉప్పల జాషువా, మహేందర్, నికాయల్, జీవన్, స్వర్ణ, జాన్ ప్రసాద్, సామెల్, విజయ్, జాన్ పాల్, జోసెఫ్,టైటాస్, మోహన్ ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## మల్లూరు ఆలయ హుండీ లెక్కింపు



**మంగపేట, మార్చి 27 ( నినాదం న్యూస్ ) :** రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధికెక్కిన మండలంలోని మల్లూరు హేమాచల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ హుండీలను గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరకాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎన్.కవిత, శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ గడిచిన 82 రోజులలో ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన 8 హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించినట్లు తెలిపారు. ఈ హుండీల ద్వారా 6, 67,93 3 రూపాయల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థాన ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ, కారంపూడి పవన్ కుమారాచార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ అండ



**మంగపేట, మార్చి 27 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని తిమ్మంపేటకు చెందిన దుర్గం సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వారి కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారం అందించింది. శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ చైర్మన్ ఏడునూతుల ఈశ్వర్ చంద్ శర్మ ఆదేశాల మేరకు ట్రస్ట్ మండల అధ్యక్షులు నూతులకంటి ఈశ్వర్ చంద్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఐదు లీటర్ల మంచి నూనె అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్ట్ సభ్యులు నన్నేబోయిన సాంబయ్య, మద్దుల తులసి, మద్దుల రాకేష్ ,బోడ ప్రవీణ్ , గ్రామస్తులు పూసల నరసింహారావు, జాడి రాంబాబు, జిమిడ నాగేశ్వరరావు, దీగొండ బాబు, కావిరి నారాయణ, దుర్గం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మజీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డు ఈద్గా మజీదులో మెకానిక్ శ్రీను ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు గురువారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి మెకానిక్ శ్రీను మజీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసం మీకు ప్రత్యేకమైనదని, దైవ ఆశీస్సులు మనందరిపై ఉండాలని ఆశిస్తూ మీరంతా బాగుండాలని కోరుకుంటున్నానని అన్నారు. మైనార్టీ సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం మెకానిక్ శ్రీను ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈద్గా మజీద్ ఇమామ్, నాయకులు వాజిద్ అలీ ఖాన్, మహమ్మద్, ఆరిఫ్, సమీర్, ఖాలీక్, జహీర్, మహేష్, నిరంజన్, సత్తార్, మతిన్, షఫీ, వార్డు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

# మల్కాజిగిరిలో అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలి



అల్వాల్, మార్చి 27 (నినాదం న్యూస్) : మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మె ల్యేగా ఎన్నికైనప్పటి నుండి చాలా సార్లు ఆర్.టీ.సి సమస్యల పై వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ఈ నెల 19వ తేదిన శాసనసభ సమావేశాల సందర్భంగా మరోసారి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మెరుగైన ఆర్.టీ.సి సేవలను అందించాలని కోరుతూ అవసర మైన చోట ఆర్.టీ.సి కొత్త బస్సు రూట్లను ప్రారంభించాలని, నిలిపి వేసిన ఆర్.టీ.సి బస్సు రూట్లనూ పునరుద్ధరించాలని, అవసరమైన చోట్లలో కొత్త బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేసిన విషయం విధి తమే. ఈ నేపథ్యంలో ఈ గురువారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన ఆర్.టీ.సి అధికారులు అన్ని శాఖ పరమైన సమీక్ష నిర్వహించి మల్కాజ్గిరి. అల్వాల్ సర్కిల్ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తా మని ఎమ్మెల్యే గారికి చెప్పడం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఆర్.టీ.సి సేవలను మెరుగుపరచాలని, మల్కాజిగిరి నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలే ఎక్కువగా ఉన్నారని, వారు ప్రభుత్వ రవాణా సేవల పైనే ఆధారపడి ప్రయానిస్తుంటారని వీలయినంత త్వరగా సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు. ఈరోజు మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలో అవసరమైన ఆర్.టీ.సి బస్సు సర్వీసుల ఏర్పాటు కోరుతూ పూర్తి వివరాలను రీజినల్ మేనేజర్ పవిత్ర గారికి అందజేసిన బి.ఆర్.ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మచ్చ బొల్లారం కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్, రాము యాదవ్, యాదగిరి గౌడ్ భాగ్యానంద్ రావు, సాయి గౌడ్ శరణ గిరి, రాజేష్ దినేష్, సాజిత్, తదితరులు ఉన్నారు

## ఘనంగా సీనియర్ మహిళ నాయకురాలు జన్మదిన వేడుకలు



అల్వాల్, మార్చి 27 (నినాదం న్యూస్) : అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం కు చెందిన సీనియర్ మహిళా నాయకురాలు శ్రీదేవి జన్మదినం ను పురస్క రించుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో జన్మదిన వేడు కలు నిర్వహిం చారు. మర్రి రాజశేఖర్ రెడ్డి శాలువతో సన్మానించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీదేవి అక్క పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొం టుందని కొనియాడారు. ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నర్ల సురేష్ మాట్లాడుతూ మన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పోరాట ప్రగతిదారుల్లో మల్కాజ్గిరి ప్రజల ప్రయోజనాల కోసమే అడుగులేస్తున్న నవతరం నాయకుడు అని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాడు కార్యకర్తల సుఖ దుఃఖాన్ని పాలుపంచుకుంటూ ఆపత్కాల వేళలో మీ వెంట నేనున్నానని అండగా నిలబడతాడు మన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్న ఆదేశాల మేరకు డివిజన్లోని మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని సమస్యలేమున్న మాకు తెలిపితే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరి ష్కరించే టందుకు ప్రయత్నం చేస్తామని నర్ల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీదేవి, ఢిల్లీ పరమేష్, మహేష్, వెంకటేష్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కొలను హనుమంత రెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపా లిటీ జయభేరి పార్క్ బాలాజీ హైట్స్ అపార్ట్మెంట్ నుండి అమర్ తేజ అపార్ట్మెంట్ వరకు సుమారు 27 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టిన (సిసి రోడ్డు) నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్, మాజీ ఉప్ప సర్పంచ్ అన్నారం గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కావలి గోపాల్, మాజీ వార్డ్ మెంబర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ షాక్ ఇబ్రహీం , అశోక్ రెడ్డి, పూర్ణచందర్ రావు , ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్ ,నవీన్ ముదిరాజ్ , కాలనీ వాసులు గొర్రె వెంకట్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి ,దయాకర్ గుప్తా తదితరులు పాల్గొనారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్): ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ (జగద్గిరిగుట్ట) 127 డివిజన్ (రంగారెడ్డి నగర్) సన్నాహక సమావేశం ఆదర్శ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ ,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ వివరాలను వాటి అమలుకు చేపట్టవలసిన చర్యలను పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట 126 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్, రంగారెడ్డి నగర్ 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ కుమార్,సీనియర్ నాయకులు మేకల ఎల్లయ్య,రషీద్,నరేందర్ రెడ్డి,శ్రీను మరియు డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాస్తవాలను వెలికి తీస్తే అక్రమ అరెస్టులా..

- జర్నలిస్టు గంగారామ్‌ను బేషరతుగా విడుదల చేయాలి
- ప్రశ్నాపత్రం లీకేజీ విషయమై జర్నలిస్టు గంగారామ్‌ను నిందించడం దుర్మార్గం
- ఐఎఫ్‌టీయూ జాతీయ కార్యదర్శి షేక్షావలి



జవహర్ నగర్ మార్చ్ 27 (నినాదం న్యూస్): ప్రజాస్వామ్యంలో వాస్తవాలను వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యలపై గలమెత్తే జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం సిగ్గుచేటని వాస్తవాలను వెలికి తీసే తీసిన జర్నలిస్టు గంగారామును అక్రమ అరెస్టు చేయడాన్ని ఐఎఫ్టియు జాతీయ కార్యదర్శి షేక్షావలి తీవ్రంగా ఖండించారు. బుధవారం పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీకి సంబంధించిన వార్తను కుటుంబ యాప్ లో ప్రచురించినందుకు ప్రభుత్వం నేరంగా పరిగణించి గంగారామును అక్రమంగా అరెస్టు చేయడం నిరసిస్తూ గురువారం ఐఎఫ్టియు జాతీయ కార్యదర్శి షేక్షావలి ఒక ప్రకటన విడుదల చేశారు. కామారెడ్డిలోని జూకల్ పోలీసులు ఇంట్లో ఉన్న జర్నలిస్టు గంగారం ను విచారణ పేరుతో బయటకు తీసుకువెళ్లి అరెస్టు చేయడం పత్రికా స్వేచ్ఛ భావ ప్రకటన స్వేచ్ఛపై జరిగిన దాడినని కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేదా అంటూ ప్రశ్నించారు. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులకు వత్తాసుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని పేపర్ లీకేజీ పై నిజా నిజాలు తెలుసుకోకుండానే జర్నలిస్టును అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడేనని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన వెనుకడుగు వేయలేదని గుర్తు చేశారు. జర్నలిస్టులను అక్రమ అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ప్రజాసంఘాలు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలిపారు. పేపర్ లీకేజీ పై అసలు సూత్రధారుల ను అరెస్టు చేయకుండా వాస్తవాలను ప్రచురించిన జర్నలిస్టు గంగారామును అరెస్టు చేయడం ఏమిటని గంగారాముని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కారులో మంటలు : తృటిలో తప్పిన ప్రమాదం



చేవెళ్ల మార్చి 27(నినాదం న్యూస్): హైదరాబాద్ బీజాపూర్ ప్రధాన రహదారిపై కదులుతున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పెను ప్రమాదం నుంచి వ్యక్తి సురక్షితంగా బయటపడ్డ ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం చేవెళ్ళ మున్సిపల్ పట్టణ పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన కవ్వగూడం రాజశేఖర్ రెడ్డి 31 సంవత్సరాలు, దాదాపు మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన స్కోడా స్లావ్యా కార్ టీస్ 07%జీజీ%3335 కారులో, కేసారం గేట్ నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా మార్గమధ్యలో కందవాడ గేటు సమీపాన ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. గమనించిన రాజశేఖర్ రెడ్డి కారును పక్కకి ఆపి కారులో నుంచి దిగడంతో తృటిలో ప్రాణప్రాయం తప్పింది. వెంటనే ఫైర్ ఇంజన్ కి కాల్ చేయగా అప్పటికే తన కారు మొత్తం కాలిపోయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే కారులో మంటలు చెలరేగాయని యజమాని తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## క్వారీల్లో అక్రమంగా డంప్ చేస్తున్న నిందితులను శిక్షించండి

- సీపీఐ కుతుబుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్



కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియో జకవర్గం గాజులరా మారం లోని సర్వేనెంబర్ 305,307లలో ఉన్న క్వారీలను కబ్జాదారులకు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు అంటే భయం లేకుండా రాత్రి, పగలు అనకుండ నిరంతరం టిప్పర్లను పెట్టి చదును చేస్తున్న వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని సిపిఐ నేతలు మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున రావు కు వినతి పత్రం అందజేశారు. నెల రోజుల క్రితం రెవెన్యూ అధికారులు, హైడ్రాధికారులు అక్రమంగా డంపు చేస్తున్న టిప్పర్లను పట్టుకొని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో అప్పగించి సీజ్ చేసినప్పటికీ భూకబ్జాదారులు ఎటువంటి భయం లేకుండా నెల తిరగకముందే మళ్లీ రాత్రి, పట్ట పగలు రెవెన్యూ కార్యాలయం ఎదురుగ నుంచి టిప్పర్లలో పెద్దపెద్ద బండరాలను తీసుకువచ్చి క్వారీలను పూడుస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ టిప్పర్లకు బండరాళ్లు పడిపోకుండా ఎటువంటి రక్షణ లేదని ఒకవేళ అనుకోకుండా ఆ బండరాళ్లు కింద పడితే మరణించే పరిస్థితి కూడా ఉన్నదని, అలాంటి వారిపై రెవెన్యూ అధికారులు చుట్టపు చూపుగా చిన్న చిన్న సెక్షన్లు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదని వెంటనే వారిపై కఠినమైన శిక్షలు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిన్న టిప్పర్లు వాటి వీడియోలను టిప్పర్ నెంబర్లను కూడా వినతిపత్రంతో జతపరచడం జరిగింది. రానున్న రోజుల్లో హైడ్రా ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేస్తామని సిపిఐ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సదానంద్, సిపిఐ నాయకులు రవి, సామెల్, ప్రభాకర్, జంబు, కార్తీక్ పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం




మహేశ్వరం మార్చి 27 నినాదం న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని, ఆరు గ్యారంటీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరం జన్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం కుర్మగూడ మాదన్నపేట ఉప్పరి బస్తీలో ఏర్పాటుచేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజల్ని గ్యారెంటీ పేరుతో వాటిని అమలు చేయకుండా మోసం చేసిం దని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో విఫలమైంద న్నారు. నగరంలో రైల్లో ఒక మహిళపై లైంగిక దాడి యత్నం, పట్టపగలు న్యాయవాదిని దారుణంగా హత్య చేయడం వంటి సంఘటనలు అనేకం ప్రతి రోజూ చోటు చేసుకుంటు న్నాయన్నారు. పాత నగ రంలో మజ్లిస్ పార్టీ అభివృద్ధిని పట్టించుకోవడంలేదని, దీంతో పేదరికంతో పాతబస్తీ వాసులు దుర్భర మైన జీవితాన్ని అనుభవిస్తున్న గుర్తించడం లేదన్నారు. నాలుగు నియోజకవర్గాల్లో 20 కార్పొరేటర్ సీట్లను గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. మజ్లిస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని, ప్రజలను మతం పేరుతో విడగొట్టి అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. ముస్లింలు సైతం నరేంద్ర మోదీని బలపరుస్తున్నారని ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు పలుకుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మగూడ మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్, యాకత్పురా అసెంబ్లీ నియోజకకన్వీనర్ వెంకట్ రెడ్డి, కురుమ గూడ డివిజన్ అధ్యక్షులు దుద్యాల యుగేంద్రనాథ్, రైయిన్ బజార్ డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్ యాదవ్, ఎస్టి మోర్చా జిల్లా సెక్రెటరీ నాగరాజు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేష్, శ్రీకాంత్ రెడ్డి, మహేశ్, యుగంధర్, ప్రమోద్, నవీన్, ఓరుగంటి అరవింద్ గౌడ్, వినోద్ అభిమానులు పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- మాజీ కార్పొరేటర్ మునగాల సతీష్





జవహర్ నగర్ మార్చ్ 27 (నినాదం న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముని గాల సతీష్ కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో గత కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్ అయ్యి కాళ్లు ఫ్రాక్చర్ అవ్వడంతో ఆపరేషన్ జరిగి కోలుకున్న ఫారెస్ మౌలా, టైటస్ జాన్ వీరిద్దరి ఆర్థిక పరిస్థితి బాగోలేదని 12వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ ను కలిసి సమస్యని వివరించగా సతీష్ కుమార్ స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను విని వెంటనే స్పందించిన మల్లారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మునిగాల సతీష్ కుమార్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఇది పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ప్రజలు ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఫారెస్ మౌలాకు రూ. 12,500, టైటస్ జాన్ కు రూ. 44,500 ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నుండి గాజులరామారం మీదుగా ఎల్లమ్మబండ వరకు బస్సు సౌకర్యం కల్పించండి

- జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు



కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్) : సికింద్రాబాద్ నుండి కుత్బుల్లా పూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ నుండి ఎల్లమ్మబండ వరకు జీడిమెట్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు ప్రయాణికులకు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ బస్సులు సికింద్రాబాద్ నుండి మొదటి బస్సు ఉదయం ఉ.గం.5.00 నుండి సుమారుగా ప్రతి 0.25 ని.లకు ఒక బస్ వస్తుందన్నారు. చివరి బస్సు రాత్రి 8 గంటల 25 ని.ల వరకు బస్సులు నడుస్తాయన్నారు. అదేవిదంగా ఎల్లమ్మ బండ నుండి సికింద్రాబాద్ కు మొదటి బస్సు ఉ.గం.6.10 ని.లకు ప్రారంభమై ప్రతి 0.25 ని.లకు ఒక బస్సు బయలు దేరుతుందని మేనేజర్ పేర్కొన్నారు. చివరి బస్సు రాత్రి 9 గంటల 35 నిమిషములకు బస్ సౌకర్యం ఉంటుంద న్నారు. ఈ సదవకా శాన్ని స్థానిక ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు వివరించారు. ఆర్టీసీ సమస్త ప్రయాణి కుల సౌకర్యం కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా గాజులరామారం నుండి ఎల్లమ్మబండ వరకు బస్సులను నడుపుట ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా బస్సులు సికింద్రాబాద్ నుండి ఎల్లమ్మబండ వరకు ప్రతి 25 నిమిషములకు ఒకటి చొప్పున విధిగా ఆర్టీసీ బస్సులు నడుస్తాయని ఆయన తెలిపారు.

## అట్టడుగు వర్గాలకు అండగా ఉంటా : కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, మార్చ్ 27 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుంద న్నారు. నియోజ కవర్గం అభివృద్దే నా ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజానీకానికి ఎంతో దోహదం



కుత్బుల్లాపూర్, మార్చి 27 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం125 గాజులరామారం 125 డివిజన్ బతు కమ్మ బండలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చే శారు. ఉచిత వైద్య శిబిరానికి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, డివిజన్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి హాజరైనారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షల కోసం వచ్చిన వారికి వైద్యులు కావలసిన పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివి జన్ అధ్యక్షులు డి. విజయరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కమలాకర్, కస్తూరి బాలరాజు, పరుష శ్రీనివాస్ ,ప్రసాద్, అనిత, తెలంగాణ సాయి, సుధాకర్, మల్లారెడ్డి ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్



మహేశ్వరం, మార్చి 27 ( నినాదం న్యూస్) : పంచాయతీరాజ్ బడ్జెట్లో కేటాయించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్వీ నాయకులు గురువారం చలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. చలో అసెంబ్లీ భగ్నం చేసిన పోలీసులు బడ్జెట్లో పంచాయతీరాజ్ రంగానికి కేవలం నిధులు మాత్రమే కేటాయించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్వీ నాయకులు గురువారం చలో అసెంబ్లీకి పిలుపునిచ్చారు. ఇందుకోసం బయలుదేరిన నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రామ వద్ద తులసి రామ్ నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయకులుకు పోలీసులు అరెస్టు చేశారు

## ప్రవీణ్ పగడాల భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే నివాళి




అల్వాల్, మార్చి 27 (నినాదం న్యూస్) : సికింద్రాబాద్ సెంచ నరీ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ ప్రవీణ్ పగడాల భౌతిక కాయానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి ఏపీ గవర్నమెంట్ తో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని తెలపడం జరిగింది కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, వెంకటేష్ యాదవ్ స్వీటీ సంజీవరావు బాబు సత్యనారాయణ గుండా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల పిఎఫ్, ఈఎస్ఐ క్రమం తప్పకుండా చెల్లించాలి

### వారధి సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మార్చి 27(నినాదం న్యూస్):** వారధి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ క్రమం తప్పకుండా చెల్లించాలని సొసైటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ వారధి సొసైటీ పదవ వార్షిక సర్వసభ్య సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. సొసైటీ చైర్ పర్సన్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వారధి సొసైటీ 2015 లో ప్రారంభమైందని అన్నారు. ఇప్పటివరకు 85 వేల 129 మంది



ఉపాధి, ఉచిత శిక్షణ కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. వారధి సొసైటీ ఆరు జిల్లాల పరిధిలో సేవలు అందిస్తోందని అన్నారు. సొసైటీలో ఉన్న ఉద్యోగులందరికీ క్రమం తప్పకుండా ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ చెల్లించాలని సూచించారు. 2 వేల 997 మంది ఈ సంస్థ ద్వారా ప్రత్యక్ష ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ ఏడాది 186 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రజల అవసరాల కోసం వారధి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు సంస్థ వార్షిక ఆదాయవ్యయాలను సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సంస్థ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తైబజర్ వేలం పాట దక్కించుకున్న పోరండ్ల రమేష్

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో తైబజర్ ఫీజులు వసూలు చేయుటకు గాను వేలం నిర్వహించగా పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ 40, 61,000 రూపాయలకు దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తైబజార్ ఫీజులు వసూలు చేయటకై పలు మండలాల నుండి 23 మంది డిడి తీసి వేలం పాటలో పాల్గొనగా, పరకాలకు చెందిన పోరండ్ల రమేష్ వేలం పాటలో దక్కించుకున్నారని ఆయన తెలిపారు. గతంలో రెండుసార్లు వాయిదా పడ్డ వేలంపాట మూడోసారి పూర్తి కోరం రావడంతో నిర్వహించగా గతంలో టెండర్ పాడి దక్కించుకున్న రమేష్ ఈసారి కూడా టెండర్ ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జి రాజి రెడ్డి మెనేజర్, ఆర్ ఐ భాస్కర్, సదానందం, జూనియర్ అకౌంటెంట్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధిపై దృష్టి సారించాలి

### కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి



**కరీంనగర్, మార్చి 27(నినాదం న్యూస్):** అధికారులు కరీంనగర్ నగర అభివృద్ధిపై దృష్టి సారించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ తో పాటు వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో గురువారం ఈ సమావేశం జరిగింది. బడ్జెట్ ఆదాయ వ్యయాల అంచనా నివేదికలను కలెక్టర్ పరిశీలించారు. ఆదాయ మార్గాలకు, ఖర్చు తగ్గింపునకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి విభాగం వారీగా గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కేటాయింపు, ఖర్చు తదితర అంశాలను పరిశీలించారు.

అనంతరం పలు అంశాలపై మాట్లాడుతూ, దుకాణదారులు, వ్యాపారస్తులందరూ మున్సిపల్ నుండి ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా తీసుకునేలా చూడాలని అన్నారు. నగరంలోని పలు జంక్షన్ల అభివృద్ధికి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నగరంలో పచ్చదనం ఉండేలా మొక్కల పెంపకం, సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకటనలు, హోర్డింగ్ ల ద్వారా వచ్చే ఆదాయంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎల్ ఆర్ఎస్ స్కీమ్ గడువు ముగుస్తున్నందున దరఖాస్తుదారులను అప్రమత్తం చేయాలని, ఫీజు చెల్లించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో నగరంలోని పలు హోటళ్లు, ఆహార తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఆహార నాణ్యత పాటించని ఆహార తయారీ కేంద్రాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. అసిస్టెంట్ కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్లు స్వరూపారాణి, ఖాదర్ మోహినుద్దీన్, సూపరింటెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీలు వేణు, బషీర్, ఈఈలు యాదగిరి, సంజయ్ పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసిన జేఏసీ నాయకులు

**కరీంనగర్, మార్చి 27(నినాదం న్యూస్):** రాష్ట్ర టీజీఈ జేఏసీ ఆదేశానుసారం నూతనంగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా టిజిఇ జేఏసీ స్టీరింగ్ కమిటీ జెఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ గార్ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని మర్యాద పూర్వ కంగా వారి చాంబర్లో కలవడం జరిగింది. ఈ క్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల యొక్క పలు సమస్యలు ప్రస్తావించి సమస్యల సాధనకు జిల్లా కలెక్టర్ సహకారం అందిం చాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి జేఏసీ నాయకులను పరిచయం చేస్తూ అదేవిధంగా ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలపై మా ట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్ప కుండా అమలు పరుస్తామని జిల్లా అభివృద్ధిలో ముందుండి తాము కూడా భాగస్వాములు అవుతామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా పాలనయంత్రాంగానికి ప్రభుత్వానికి



మంచిపేరు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. మా ఉద్యోగులందరికీ పెద్ద దిక్కు ,మా చీఫ్ ఆఫ్ సర్వీసెస్ జిల్లా కలెక్టర్ విధి నిర్వ హణలో మాకు ఏమైనా ఆటంకాలు ఏర్పడితే మా ఉద్యోగుల న్యాయపరమైన చిన్న చిన్న సమస్యలు తమరు దృష్టికి తీసుకువస్తామని అన్నారు.ఆ క్రమంలో జిల్లా కలెక్టర్ సానుకూ లంగా స్పందించినందుకు జిల్లా కలెక్టర్‌కు జేఏసీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ కమిటీ సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగుల నరసింహస్వామి, జేఏసీ కమిటీ కో చైర్మన్‌లు కరుణాకర్ రెడ్డి, పిఆర్టియు,కట్టా రవీంద్రా చారి, ఎస్టీయూ తూముల తిరుపతి, పెద్ది విజయ్, ముల్కలకుమార్,సంయుక్త కార్యదర్శులుగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా ట్రెజరర్ కిరణ్ కుమార్ రెడ్డి సర్వే ల్యాండ్ రికార్డ్ డిపార్ట్మెంట్ నుండి సర్దార్ హర్మేందర్ సింగ్ టీఎన్జీవోల కరీంనగర్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ దేవేందర్ ట్రెజరీ డిపార్ట్మెంట్ జేఏసి నాయకులు పాల్గొన్నారు.

## స్పందన అనాధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాధాశ్రమంలో పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రభాకర్ గౌడ్ తనయుడు సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు స్పందన అనాధాశ్రమంలో పీఎంకే ఫౌండేషన్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్ కుమారుడు సిద్ధాంత్ గౌడ్ జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపెల్లి స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, బండారి శ్రీనివాస్ యాదవ్, తాటిగంటి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల స్థాయి సన్నాహక సమావేశం

- గాంధీ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి
- ఇల్లంతకుంటలో నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్

**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఏప్రిల్ రెండు నుండి జరిగే రాజ్యాంగ పరి రక్షణ రాష్ట్రీయ పాదయాత్ర కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పిలుపునిచ్చారు.గురువారం ఇళ్ళందకుంట మండల కేంద్రంలో పాదయాత్రకు సంబంధించిన మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ




బీజేపీ నాయకులు పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అవమానించేలా మాట్లాడారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరమని అన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ,రాజ్యాంగం కోసం బీ.ఆర్.అంబేద్కర్ కష్టపడ్డారని అలాంటి వారిని బీజేపీ విస్మరిస్తుందని అన్నారు.బీజేపి అవలంభిస్తున్నరాజ్యాంగవ్యతిరేక విధానాలను దేశమంతటా వివరించాలని వీధి, వీధికి ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియ జేయాలని కోరారు.రాజ్యాంగ పరి రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమని దానికి రాహుల్ గాంధీ పాదయాత్ర నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి ఇంగిలే రామారావు వంగ రామకృష్ణ మహిళా కాంగ్రెస్ నాయకురాలు కోడం రజిత యూత్ కాంగ్రెస్ నేత పెద్ది శివకుమార్‌తోపాటు మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరపల్లిలో షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాట వాయిదా



**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే షాపింగ్ కాంప్లెక్స్ వేలంపాట వాయిదా పడినట్లు కార్యదర్శి తారక రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. కోరపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ వేలం వాయిదా పడినట్లు పంచాయతీ కార్యదర్శి కే తారకరామారావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధారించిన ధర రాకపోవడంతో ఈ నెల 29న 12:00 గంటలకు మళ్ళీ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో కొత్తగా పాల్గొనదలిచిన వారు ఈ నెల 29న ఉదయం 10: 00 గంటల వరకు రూ. 5000 చిన్న షెటర్ గాను 10000 పెద్ద షెటర్ గాను డిపాజిట్ చెల్లించాలని డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే వేలంలో పాల్గొనుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో భీమేష్ ఎంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసిన పోలీసులు



**మల్యాల ,మార్చి 27 (నినాదం న్యూస్):** చిన్న జయంతి సమీపిస్తున్న వేళ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం దిగువ బస్టాండ్ ప్రాంతంలో ప్రమాదాలను నివారించేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం మల్యాల సిఐ నీలం రవి, ఎస్సై నరేష్ ,స్పీడ్ బ్రేకర్లను రోడ్డుకు రెండు వైపులా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.


## హాస్టల్లో నాణ్యమైన ఆహారం అందించాలి: అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్



**కరీంనగర్, మార్చి 27(నినాదం న్యూస్):** హాస్టల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ అన్నారు. కరీంనగర్ రామ్ నగర్ లోని ప్రభుత్వ గిరిజన పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహాన్ని అడిషనల్ కలెక్టర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని, విద్యార్థుల వసతి గదులను తనిఖీ చేశారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనం తరం పోస్ట్ మెట్రిక్ విద్యార్థులతో మాట్లాడుతూ,ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. టీనేజి దశలో చెడు వ్యసనాలకు గురికాకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ హాస్టల్‌ను పక్కా భవనంలోకి మార్చాలని విద్యార్థులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్శనలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిటిడిఓ జనార్ధన్ పాల్గొన్నారు.

## ముగిసిన టాస్క్ శిక్షణ శిబిరం

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్



**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ శిక్షణా కార్యక్రమం గురువారం రోజున విజయవంతంగా ముగిసింది. టాస్క్ లో నమోదు చేసుకున్న విద్యార్థులు ఈ కార్యక్రమం వల్ల ఎంతో ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు పెట్టిన అసెస్మెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ గారు బహుమతులు అందజేస్తూ వచ్చే సంవత్సరం ఎక్కువ మంది టాస్క్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన టాస్క్ మెంటర్ జె. రాజేష్ ను ప్రిన్సిపాల్ , %ఖూఖజ% కో-ఆర్డినేటర్ కె.ఉమాకిరణ్ మరియు అధ్యాపకులు సన్మానించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మల్యాల ,మార్చి 27 (నినాదం న్యూస్):** మండలంలోని మద్దుట్ల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ కార్యకర్త మేకల మహేష్ తండ్రి బుధవారం అనారోగ్యంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ గురువారం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సాను భూతి తెలియజేశారు . పోతారం ఎంపిటిసి కొల్లూరి గంగాధర్ ,బొట్ల ప్రసాద్ ,కేలేటి రమేష్ ,బొమ్మెన పరమేష్, నుల్గొండ సురేష్ ,గంగారం, రాజశేఖర్, మల్లేష్, ఉన్నారు.

## చివరి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందించాలి

### రైతు ప్రజాసంఘాల జాతీయ నాయకులు పోలాడి రామారావు

**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** ఎండల తీవ్రత దృష్ట్యా పంటలు ఎండి పోతున్న రైతులకు మరో మూడు వారాల పాటు చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందించాలని ఇందుకు నీటిపారుదల అధికారులు కెనాల్ వెంబడి నిరంతర పర్యవేక్షణ చేయాలని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ నాయకుడు పోలాడి రామారావు కోరారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్, శంకరపట్నం, వీణవంక,జమ్మికుంట మండలాల పరిధిలోని కాకతీయ కాలువ పరిధిలోని డిబిఎం.4 నుండి డిబిఎం.9 ఉపకాలువల వెంట గురువారం రైతుల తో కలిసి పోలాడి రామారావు పర్యటించి రైతులపొలాలను పరిశీలించారు.కాలువల వెంట అధికారుల పర్య



వేక్షణ సరిగా లేకపోవడంతో చాలా మంది రైతుల పొలాలకు నీళ్ళు అందక పొట్ట దశలో ఉన్న పైరు ఎండి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారని రామారావు విచారం వ్యక్తం చేశారు. వీణవంక నుంచి జమ్ముకుంట వరకు గల చివరి ఆయకట్టు రైతాంగానికి నీళ్ళు సరిగా అందడం లేదని రైతులు దిగాలు చెందుతున్నారని తన పరిశీలనలో తేలిందని రామారావు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు తక్షణమే కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేయాలని ఇందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలనిరామారావు డిమాండ్ చేశారు. మరో 3 వారాల పాటు రైతాంగానికి నీళ్ళు అందించి చివరి ఆయకట్టు రైతులు పంటలను కాపాడాలని పోలాడిరామారావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## అంజన్న సన్నిధిలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ పూజలు



**మల్యాల, మార్చి 27( నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో గురువారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ స్వామి వారిని దర్శించుకున్నారు .ఈ సందర్భంగా అర్చకులు స్వాగతం పలికి తీర్థ ప్రసాదం అందించి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. కమిషన్ సభ్యులు జయప్రకాష్ ,సురేందర్ ,బాల లక్ష్మి, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ గౌడ్ తాసిల్దార్ మునిందర్, ఆర్ ఐ తిరుపతి, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అది మల్లేశం నియామకం

**కరీంనగర్, మార్చి 27(నినాదం న్యూస్):** మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా కాపువాడ కు చెందిన ఆది మల్లేశం పటేల్ ను బుధవారం మంకమ్మ తోట మీకోసం కార్యాలయంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ చేతుల మీదుగా నియామక పత్రలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ, మున్నూరు కాపు ఐక్యత, సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. రాజ్యాధికారం వైపు మున్నూరు కాపులు పయనించాలని కోరారు. మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా, అభివృద్ధి చెందాలని అన్నారు. మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన అది మల్లేశం పటేల్ మా ట్లాడుతూ, మున్నూరు కాపులు లలో ముందుకు సాగాలని రాబోయే రోజుల్లో మున్నూరు కాపులందరినీ ఒక తాటి మీదికి తీసుకువచ్చి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మున్నూరు కాపులు అందరినీ సంఘటిత పరిచి సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. తన నియమకానికి సహకరించిన అందరికీ



కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు సంఘ%శీ% తెలంగాణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, జిల్లా సమన్వయకర్త బొల్లం లింగమూర్తి, మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముప్పిడి సునీల్, జిల్లా నాయకులు ఆవుల శ్రీనివాస్, నితిన్ కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఈద్గా, కబ్రస్థాన్‌లను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ ఆయాజ్



**జమ్మికుంట, మార్చి 27 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గా, కబ్రస్థాన్ లను గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రంజాన్ ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు నమాజ్ చేసేందుకు వచ్చే ఈద్గా ప్రాంతాన్ని, రంజాన్ నమాజ్ అనంతరం పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లడానికి కబ్రస్థాన్ లలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను పరిశుద్య కార్మికులతో శుభ్ర చేయించడం జరిగిందన్నారు. ఈద్గా, కబ్రస్థాన్ లలో ప్రహరీ గోడలకు, ఈద్గా ప్రదేశంలో రంగులు వేసి సర్వంగా సుందరంగా అలంకరించినట్లు ఆయన తెలిపారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ వెంటా శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, పలువురు పాల్గొన్నారు.

### మామిడి పువ్వుతోనూ
# బోలెడన్నీ లాభాలు..

**మధుమేహంతో పాటు మరెన్నో రోగాలకు దివ్యౌషధం..!**


మామిడి పూలలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్ పెరగకుండా కాపాడుతుంది. దీంతో డయాబెటిస్ ముప్పు రాకుండా కాపాడుకోవచ్చు. మామిడి పూలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలు, యాక్నె వంటి చర్మ సమస్యలు రాకుండా కాపాడుతాయి. చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తాయి.



మామిడి పూతలో పుష్కలమైన పోషకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతాయి. జీర్ణశక్తిని మెరుగుపరుస్తాయి. మామిడి పూలలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి మంట, వాపు వంటి సమస్యలు తగ్గిస్తాయి. కీళ్లను ఆరోగ్యంగా ఉంచి ఆర్థరైటిస్ రాకుండా కాపాడుతాయి. మామిడి పూలలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లు రాకుండా చూసుకోవచ్చు. మామిడి పూలలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణ మెరుగ్గా జరిగేలా చూస్తాయి. దీంతో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. మామిడి పూలను దగ్గు తగ్గించడంలోనూ ఉపయోగిస్తారు. ఇది దగ్గు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాస సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుతుంది. మామిడి పూలలో ఫైబర్ ఉంటుంది. దీనిని తినడం వల్ల బరువు అదుపులో ఉంచుకోవచ్చు. బరువు తగ్గాలని చూసేవారు ఈ పువ్వు తినడం మంచిది. వేసవిలో చాలా మంది ముక్కుదిబ్బడ సమస్యతో బాధపడుతుంటారు. వేడి వల్ల ఈ సమస్య వస్తే, మామిడి పువ్వు వాసన ఈ సమస్యను నయం చేస్తుంది. అంతేకాదు... మామిడి పూలలోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలు రాకుండా చూస్తాయి. ఇవి అలసటను కూడా దూరం చేస్తాయి. మెంటల్ క్లారిటీని పెంచుతాయి.

### కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే..
# రోజుకు ఎంత వాటర్ తాగాలో తెలుసా..?

**వేసవిలో హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా అవసరం. నీరు తగినంతగా తాగడం వల్ల కేవలం శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. నీరు త్రాగడం వల్ల శరీరంలో ఉన్న మలినాలు బయటకు వెళ్లి శరీరంలోని అవయవాలు సరిగా పనిచేస్తాయి. ముఖ్యంగా వేసవిలో పెరిగిన ఉష్ణోగ్రతల వల్ల నీరు త్రాగడం మరింత అవసరం. సరైన హైడ్రేషన్ లేకపోతే మూత్రపిండాలకు మేలు జరగదు. దీని వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.**



వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పుడు శరీరం ఎక్కువ చెమట ద్వారా ద్రవాలను కోల్పోతుంది. ఈ సమయంలో ఎక్కువ నీరు త్రాగడం ద్వారా శరీరంలోని ద్రవాల సమతుల్యతను నిలుపుకోవచ్చు. నీరు తగినంతగా తాగడం మూత్రపిండాలకు అవసరం. ఎందుకంటే అవి శరీరంలోని అదనపు ద్రవాలను బయటకు పంపడం, విషపదార్థాలను తొలగించడం వంటి కీలక విధులను నిర్వహిస్తాయి. అందువల్ల వేసవిలో ఎక్కువగా నీరు తాగడం శరీరానికి అవసరమైన బలం అందిస్తుంది.

మూత్రపిండాలు శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇవి రక్తంలో ఉన్న మలినాలను తొలగించడం, ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను కాపాడటం, రక్తపోటు నియంత్రణ వంటి పనులు చేస్తాయి. కానీ ఈ ప్రక్రియలన్నీ సజావుగా సాగేందుకు తగినంత నీరు అవసరం. రోజుకు తగినంత నీరు త్రాగకపోతే, మూత్రపిండాలు ఒత్తిడికి లోనవుతాయి. ఈ ఒత్తిడితో వాటి పని క్రమంగా తగ్గి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రతి రోజు తగినన్ని నీరు తాగడం అత్యవసరం.


మూత్రపిండాలు శరీరంలో ఫిల్టర్ సిస్టమ్ లా పని చేస్తాయి. నీరు తగినంతగా తీసుకోకపోతే రక్తంలో ఉన్న వ్యర్థాలు మూత్రపిండాల్లో పేరుకుపోతాయి. దీనివల్ల అవి ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. ఇది రాళ్లకు దారితీస్తుంది. ఈ రాళ్లు కొన్ని సందర్భాల్లో పెద్ద సమస్యలకు కారణం కావచ్చు అని ముంబైలోని యూరాలజిస్ట్ డాక్టర్ అంటున్నారు. వేసవిలో నీరు త్రాగడం కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా ముఖ్యం.

ప్రతిరోజు కనీసం ఎనిమిది గ్లాసుల నీరు తాగాలి. అంటే సుమారు రెండు లీటర్ల వరకు. అయితే వేసవిలో శరీరం ఎక్కువగా చెమటతో నీటిని కోల్పోతుంది. ఆ సమయంలో ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి ఎక్కువ ద్రవాలు తీసుకోవడం చాలా ముఖ్యం. సాధారణ నీరు, రసం, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవాలను పుష్కలంగా త్రాగడం వల్ల శరీరానికి కావలసిన నీటి అవసరం తీరుతుంది. అందువల్ల వేసవిలో శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే రోజంతా ద్రవాలు తాగడం చాలా అవసరం అంటున్నారు వైద్య నిపుణులు.

### బార్లీ నీళ్లు తాగితే శరీరానికి
# చలువ చేయడమే కాదు..

అవని

**బార్లీ నీటిలో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తాగడం మంచిది.**




తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా, బార్లీ నీరు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఆరోగ్యానికి మంచిది. బార్లీ నీటిలో ఉండే విటమిన్లు, ఖనిజాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

ఇది శరీరాన్ని వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి వ్యాధుల నుండి రక్షిస్తుంది. తరచుగా వచ్చే అనారోగ్యాలను నివారించడానికి ప్రతిరోజూ ఈ నీటిని తాగడం మంచిది. బార్లీ నీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే, ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల తక్కువ సమయంలోనే కడుపు నింపుతుంది. ఇది ఎక్కువగా తినకుండానే సులభంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.



బార్లీ నీరు ఆరోగ్యకరమైన బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. గర్భిణీలు బార్లీ నీళ్లు తాగడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. బార్లీ నీటిలో ఉండే విటమిన్లు, ఖనిజాలు గర్భంలో శిశువు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడతాయి. ఇది శిశువు అభివృద్ధికి సహాయపడటమే కాకుండా, తల్లికి శక్తిని కూడా అందిస్తుంది. గర్భిణీలు తరచుగా మూత్రవిసర్జన సమస్యలను ఎదుర్కొంటారు. అటువంటి సందర్భంలో బార్లీ నీరు ఈ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బార్లీ నీరు తాగడం వల్ల స్త్రీలకు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ లభిస్తుంది. ఇది ముఖ్యంగా ప్రసవం తర్వాత లేదా వయసు పెరిగే కొద్దీ మూత్ర సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, ఈ నీరు శరీరంలో హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది.

బార్లీ నీళ్లు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీనిలోని పోషకాలు శరీరానికి అవసరమైన శక్తిని వెంటనే అందిస్తాయి. ఈ నీరు కడుపు సమస్యలు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. బార్లీ నీరు ఆరోగ్యానికి మంచిదే, కానీ దానిని మితంగా తాగాలి. ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు సంభవించవచ్చు. అందుకే వైద్యుల సూచనల మేరకు మితంగా వాడటం అవసరం.



# పడుకునే ముందు పళ్ళు తోమకుంటే ఇంత డేంజరా..?

మీరు పడుకునే ముందు బ్రష్ చేయడం వల్ల నోటి శుభ్రతను పాటించినవారవుతారు. ఈ అలవాటు మీకు లేకపోతే వెంటనే చేసుకోవాలని చెప్తున్నారు.లేదంటే అంతకు మించిన సమస్యలను కొనితెచ్చుకుంటున్నారని వైద్యులు చెప్తున్నారు.

దీనిపై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని దీన్ని మీ కుటుంబ సభ్యులు స్నేహితులతో పంచుకోవాలని సూచిస్తున్నారు. నిద్రపోయే ముందు క్రమం తప్పకుండా పళ్ళు తోముకోవడం వల్ల మీ గుండె ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల గుండె జబ్బులు గుండె ఆగిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డాక్టర్లు అంటున్నారు.

మీరు నిద్రపోయే ముందు పళ్ళు తోముకోకపోతే , మీకు హృదయ సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇక్కడ మీరు గుర్తుంచుకోవలసిన మూడు విషయాలు ఉన్నాయి%

1. నోటి నుండి వచ్చే బాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి, కాలక్రమేణా గుండెను ప్రభావితం చేసే మంటను ప్రేరేపిస్తుంది.

2. నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల వచ్చే చిగుళ్ల వ్యాధి, హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది.

3. క్రమం తప్పకుండా దంతాలను తోముకోవడంతో పాటు దంతాలను శుభ్రం చేసుకునే వ్యక్తులకు ఆరోగ్యకరమైన హృదయం గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి, మీ నోటి పరిశుభ్రతను పాటించడం మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సులభమైన మార్గాలలో ఒకటి.

మీ దినచర్యలో ప్రతిరోజూ రాత్రి బ్రష్ చేసుకోవడం ద్వారా, ప్రాణాంతక వ్యాధుల నుండి గుండె వైఫల్యం నుండి కూడా మీ గుండెను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.






### ఉద్యోగాలకు గండం గ్యారెంటీ..
# కానీ ఆ 3 రంగాలు ఫుల్ సేఫ్'
## కృత్రిమ మేధస్సుపై బిల్‌గేట్స్ వ్యాఖ్యలు

కృత్రిమ మేధస్సులో ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ పెను సంచనలం సృష్టించిందనే చెప్పాలి. దీనిని 2022లో ప్రారంభించిన నాటి నుంచి థింకింగ్, పనులు చేసే విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చింది.

జెమిని, కోపైలట్, డీప్‌సీక్ వంటి ఇతర చాట్‌బాట్‌లు ఇప్పటికీ వర్కింగ్ టూల్స్‌గా ఉపయోగిపడతున్నాయి. ఏఐ పనితనం ఇప్పుడు అందరికీ తమ ఉద్యోగాలు ఉంటయో.. ఊడతాయోనన్న డైలమాలో పడేసింది. చాలా వరకు నిపుణులు చేసే పనులన్నీ ఏఐ టూల్స్ చేసేయడమే ఇందుకు కారణం. గత నెలలో మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చాలా విషయాల్లో మనుషుల స్థానాన్ని భర్తీ చేస్తుందని అనడం మరింత ఆందోళన కలిగిస్తుంది.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలన్నీ ఈ సాంకేతికతను వినియోగిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుడు బిల్‌గేట్స్ (69) పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అవేంటంటే..

జెన్సెన్ హువాంగ్, సామ్ ఆల్ట్‌మాన్, సేల్స్‌ఫోర్స్ CEO మార్క్ బెనియోఫ్ వంటి పలు నివేదికలు, నిపుణులు సమీప భవిష్యత్తులో కోడింగ్ చేసే ఉద్యోగులు తొలుత తమ ఉపాధిని కోల్పోయే మొదటి జాబితాలో ఉన్నట్లు భావిస్తున్నారు. అయితే మూడు ముఖ్య రంగాల్లోని నిపుణుల స్థానాన్ని ఎప్పటికీ భర్తీ చేయలేదని గేట్స్ అంటున్నారు. ముఖ్యంగా జీవశాస్త్రవేత్తలను భర్తీ చేయడంలోకి అంతసీన్ లేదని గేట్స్ తేల్చి పారేశారు. కానీ వ్యాధి నిర్ధారణ, DNA విశ్లేషణ వంటి వాటిని చేయడానికి ఉపయోగకరమైన సాధనంగా ఇది పనికొస్తుందని అన్నారు. శాస్త్రీయ ఆవిష్కరణలకు అవసరమైన సృజనాత్మకత దీనికి లేకపోవడమే ఇందుకు కారణమని అంటున్నారు. ఎనర్జీ ఎక్స్‌పర్ట్స్ రంగంలో కూడా ఇప్పటికీ పూర్తిగా ఆటోమేటెడ్ చేయలేకపోతుంది. కాబట్టి ఈ రంగంలో నిపుణుల స్థానాన్ని భర్తీ చేయలేదని గేట్స్ పేర్కొన్నారు.

జనరేటివ్ రోజురోజుకూ మరింత శక్తివంతమవుతుండటంతో ఉద్యోగ నియామకాల్లో, ప్రతిభ కలిగిన నిపుణుల విషయంలో ఈ సాంకేతికత ఎలా పని చేస్తుందనే దానిపై భారీ ప్రభావాన్ని చూపుతుందని, కొన్ని రంగాలలో AI మానవ మేధస్సును అధిగమిస్తుందని అన్నారు.

### రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి
# మరో సూపర్ బైక్..
**ధర, స్పెషల్ ఫీచర్స్ ఎలా ఉన్నాయంటే..**



రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి బైక్ ప్రియులు చాన్నాళ్ల నుంచి ఎదురుచూస్తున్న మరో సూపర్ బైక్ మార్కెట్లోకి వచ్చేసింది. 650 సిరీస్‌లో భాగంగా గురువారం లాంఛ్ అయిన క్లాసిక్ 650 బుకింగ్ ఈ రోజు నుంచే ప్రారంభమైంది. రూ. 3.37లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో దీన్ని విడుదల చేశారు. ఇందులో బ్లాక్ క్రోమ్ వేరియంట్ ధర అత్యధికంగా రూ. 3.50 లక్షలుగా ఉంది. 650 సీసీ సిరీస్‌లో ఇది ఆరవది. ఇంతకుముందు ఇంటర్‌సెప్టర్ 650, సూపర్ మెటోర్ 650, షాట్‌గన్ 650, బేర్ 650, కాంటినెంటల్ జీటీ 650 విడుదలయ్యాయి. స్టైలిష్ రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 650 ట్విన్ పూర్తి వివరాలు ..

ఇంజిన్ ఎలా ఉందంటే..
రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 650 ఇంజిన్‌లో పెద్దగా మార్పుల్లేవు. నియో రెట్రోలుక్‌ను కొనసాగించారు. క్లాసిక్ 350లాగే ఉండే ఈ బైక్‌లో 647cc ఎయిర్/ఆయిల్-కూల్డ్ ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది.46.4 hp పవర్, 52.3Nm టార్క్ పవర్ ఉత్పత్తి చేసే అదే 648cc ప్యారలల్-ట్విన్ ఇంజిన్‌తో శక్తిని పొందుతుంది. ఈ యూనిట్ 6-స్పీడ్ గేర్‌బాక్స్‌కి జత చేశారు. 19 Inches ఫ్రంట్ వీల్, 18 Inches రియర్ వీల్ అమ ర్చారు. వైర్ స్పోక్ వీల్స్ ఏర్పాటు చేశారు. ఫీచర్ల గురించి మాట్లాడుకుంటే దీనికి LED లైట్లు, సెమీ అనలాగ్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, స్మార్ట్‌ఫోన్ కనెక్టివి టీతో ట్రిప్పర్ నావిగేషన్ పాడ్, టైప్-సి ఛార్జింగ్ పోర్ట్, డ్యూయల్-ఛానల్ ABS సహా అనేకం ఉన్నాయి. బ్రంటింగ్‌థార్ప్ బ్లూ, టీల్, బ్లాక్ క్రోమ్, వల్లం రెడ్ రంగుల్లో ఈ బైక్ దొరుకుతుంది.

ధర, ఫీచర్లు..
బీఎస్ఏ గోల్డ్ స్టార్ 650 వంటి మోడళ్లకు పోటీగా వచ్చిన క్లాసిక్ 650 ముందువైపు 320mm డిస్క్ బ్రేక్, వెనక వైపు 300mm డిస్క్ బ్రేక్ ఇచ్చారు.సింగిల్-సీట్ సెటప్ ఉండే ఈ బైక్ బరువు 243 కిలోలు. ఇప్పటివరకు అత్యంత బరువైన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఇదే కానుంది. %వీ=ఖీ% టైర్లతో వస్తుంది. రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 650 ట్విన్ ఎక్స్-షోరూమ్ అంచనా ధర రూ. 3.5 లక్షలు. అయితే కంపెనీ ఈ విషయాన్ని అధికారికంగా ధృవీకరించలేదు.

# ఆ పోస్టాఫీసు పథకంలో పెట్టుబడితో రాబడి వరదే..

పోస్ట్ ఆఫీస్ తన కస్టమర్లకు అన్ని బ్యాంకింగ్ సేవలతో పాటు పోస్టల్ సేవలను అందిస్తుంది. పోస్టాఫీసులో పెట్టుబడి పథకాలతో పాటు పొదుపు ఖాతా, రికరింగ్ డిపాజిట్, ఫిక్స్‌డ్ డిపాజిట్ వంటి పొదుపు పథకాల్లో కూడా ఖాతాను తెరవవచ్చు.

పోస్టాఫీసులో పొదుపు పథకాల కింద ఖాతా తెరవడం ద్వారా మీరు బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీని పొందడమే కాకుండా మీ డబ్బును కూడా సురక్షితంగా ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. పోస్టాఫీసుకు సంబంధించిన ఓ పథకంలో మీరు రూ. 2 లక్షలు డిపాజిట్ చేయడం చేస్తే రెండళ్లకు రూ. 29,776 స్థిర వడ్డీని పొందవచ్చు.

దేశంలోని అన్ని బ్యాంకులు తమ కస్టమర్ల కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాలను తెరిచినట్లే, పోస్టాఫీస్ కూడా తమ కస్టమర్ల కోసం టైమ్ డిపాజిట్ (టీడీ) ఖాతాలను తెరుస్తుంది. పోస్టాఫీస్‌కు సంబంధించిన టీడీ సరిగ్గా బ్యాంకుల ఎఫ్‌డీ ఖాతా లాంటిది. పోస్టాఫీస్ తన కస్టమర్లకు 1 సంవత్సరం, 2 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల కాలానికి టీడీ ఖాతాలను తెరిచే సౌకర్యాన్ని అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కింద పనిచేసే




పోస్టాఫీస్ టీడీ ఖాతాలపై 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తోంది. పోస్టాఫీసులో 2 సంవత్సరాల టీడీపై 7.0 శాతం వడ్డీని ఇస్తున్నారు. టీడీ ద్వారా మీరు రూ. 2 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 2,29,776 లభిస్తుంది.దేశంలోని ఏ పౌరుడైనా పోస్టాఫీసులోని టీడీ పథకంలో ఖాతాను తెరవవచ్చు. మీరు టీడీ ఖాతాలో కనీసం రూ. 1000 డిపాజిట్ చేయవచ్చు, అయితే దానిలో గరిష్ట డిపాజిట్ పరిమితి లేదు. కస్టమర్ తనకు కావాల్సినంత డబ్బును డిపాజిట్ చేయవచ్చు. పోస్టాఫీసులో 2 సంవత్సరాల టీడీ రూ. 2 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో మీకు మొత్తం రూ. 2,29,776 లభిస్తుంది, ఇందులో రూ. 29,776 నికర, స్థిర వడ్డీ వస్తుంది. మీరు టీడీ ఖాతాను తెరిచిన వెంటనే, మెచ్యూరిటీ సమయంలో మీకు ఎంత డబ్బు వస్తుందో మీకు తెలుస్తుంది. పోస్టాఫీసులో టీడీ ఖాతాను తెరవడానికి ఆ పోస్టాఫీసులోనే పొదుపు ఖాతా ఉండాలి.

## ఆస్తి పన్ను చెల్లించని యజమానులకు అద్భుత అవకాశం

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్
- పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి



**సుల్తానాబాద్, మార్చి 27(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లించని యజమానులకు అద్భుతమైన అవకా శాన్ని కల్పించిందని మున్సిపల్ కమిషనర్ మహ మ్మద్ నియాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 202 4,25 సంవత్సరం వరకు చెల్లించ వలసిన ఆస్తు పన్ను బకా యిల మొత్తాన్ని కేవలం 10 శాతం వ డ్డీతో ఏకకాలం లో పూర్తిగా చెల్లించి వడ్డీ పై 90 శా తం మాఫీని పొందండని మున్సిపల్ ప్రజలకు పి లుపునిచ్చారు.మీ ఆస్తి పన్ను బకాయి చెల్లించే దుకు ఇదే సరైన సమయమని 90 శాతం వడ్డీ మాఫీ పొందేందుకు ఇదే గొప్ప అవకాశం అని తె లిపారు.ఈ వన్ టైం స్కీం పథకాన్ని ప్రజలు సద్వి నియోగపర్చుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను చెల్లిస్తేనే మున్సిపల్ అభి వృద్ధి చెందుతుందని సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభి వృ ద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఇది పట్ట ణ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని బకా యిలు చెల్లిం చేందుకు మార్చి 31 వ తారీకు చి వరి అవకాశమని తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా హరిబాబు



**మంథని టౌన్ మార్చి 27 (నినాదం న్యూస్) :** మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కేవీఎల్ఎన్ హరిబాబు ఎన్నికయ్యారు. మంథని బార్ అసోసియేషన్ కు గురువారం ఎన్నికల నిర్వహించగా, అధ్యక్షునిగా కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడిగా కేతిరెడ్డి రఘోత్తంరెడ్డి, జాయింట్ సెక్రెటరీగా విజయ్ కుమార్, కోశాధికారిగా రాచర్ల రాజేందర్, లైబ్రరీ సెక్రెటరీగా శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా ఆర్ల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సంతోష్, షబానా లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పాపయ్య పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పట్ల పోరాడుతామని నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పేర్కొన్నారు.

## ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం

- నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి
- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి

**పెద్దపల్లి, మార్చి 27 నినాదం :** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని,జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో,రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో,స్టడీ సర్టిఫికెట్,మొబైల్ నెంబర్,రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్,వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం,దివ్యాంగులు సదరం సర్టిఫికెట్,హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల,పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసీ యువత ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. యువత మరిన్ని వివరాలకు గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని,పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మే 31వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

### -జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్

**పెద్దపల్లి,మార్చి 27 నినాదం న్యూస్:**
2024-25 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మే 31వరకు పొడిగించడం జరిగిందని,జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సి,ఎస్టీ,బీసీ,ఈబీసీ,మైనారిటీ విద్యార్థిని,విద్యార్థులు,కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని,విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో మే 31,2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని,జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఆ ప్రకటనలో కోరారు.

## ప్రశంస పత్రాన్ని అందుకున్న బండారి కమలాకర్

**సుల్తానాబాద్, మార్చి 27(నినాదం న్యూస్):**



శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి క మలాకర్ అభినందన ప్రశంస పత్రం అందుకున్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో గురువారం బోస్ ఫెలోషిప్ ముగింపు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి డిగ్రీ కళాశాలకు చెందిన తమ్మిశెట్టి రమాదేవి, నోముల భావన విద్యార్థులు గత 9 నెలలుగా వారి స్వగ్రామం పెగడపల్లి, కాట్న పల్లి లో ప్రతి శని, ఆదివారాలలో ప్రాథమిక పాఠ శాల విద్యార్థులకు వాలంటీర్లుగా తరగతులకు ని ర్వహించారు. ఈ సందర్భంగా మెరుగైన విద్య అం దించేందుకు స్వచ్ఛందంగా కృషిచేసిన విద్యార్థు లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. అలా గే శ్రీవాణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ కి పెద్దపల్లి డిఇఒ మాధవి ప్రశంస ప త్రం అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమం లో బోస్ ఫెలోషిప్ ప్రతినిధులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ. 57.13 లక్షల మోసం

### -ఘరానా మోసగాడిని అరెస్టు

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 27(నినాదం న్యూస్):**
పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలో ఆన్లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో భారీ మోసం వెలుగు చూపింది. సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం 2024 నవంబర్ 1న పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఒక వ్యక్తి మోసగాళ్ళ చేతిలో చిక్కుకొని 57,13,332 రూపాయలు మోసపోయి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. డిజి శిఖా గోయల్ ఆదేశాల మేరకు మరియు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్. గారి ఆదేశాల మేరకు వెంటనే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ శ్రీ యం.వెంకటరమణ డి.ఎస్.పి కేసు నమోదు చేశారు. పరిశోధనలో డి.ఎస్.పి మరియు శ్రీ జె.క్రిష్ణమూర్తి ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడుని నవవాడి గ్రామం,రహతా మండలం,ఆహుల్యానగర్ ఓల్డ్ అహ్మద్నగర్ జిల్లా,మహారాష్ట్ర రాష్ట్రం, నందు పట్టుకొన్నారు. నిందితున్ని విచారించగా అతని పేరు శుభం నవనాథ్ షెల్కే తండ్రి నవనాథ్ ఏకనాథ్ షెల్కే గ్రామం,రహతా మండలం,ఆహుల్యానగర్ ఓల్డ్ అహ్మద్నగర్ జిల్లా,మహారాష్ట్ర రాష్ట్రం తెలిపారు.

**జల్సాల కోసం మోసాలు..**
శుభం నవనాథ్ షే ల్కే జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆన్లైన్ మోసాలకు అలవాటు పడ్డాడు. టెలిగ్రామ్ లో పరిచయమైన ఒక వ్యక్తికి ఇతడి పేరు మీద అకౌంట్ ఓపెన్ చేసి అకౌంట్ పాస్ బుక్ మరియు ఎ.టి.ఎం అతనికి ఇచ్చి ఇట్టి అకౌంట్ ఇచ్చినందుకు గాను నెలకు 5000 రూపాయలు కమిషన్ తీసుకుంటూ ఇలా వచ్చిన డబ్బులను అతని అవసరాలకు జల్సాలకు వాడుకుంటున్నాడు అట్టి నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ శ్రీ, యం.వెంకటరమణ, డి.ఎస్.పి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ప్రజలు ఎవరు కూడా ఆన్లైన్ గేమ్స్ మరియు ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ , లోన్ యాప్స్ , డిజిటల్ అరెస్ట్ , మల్టీ లెవెల్ మార్కెటింగ్ , క్రిప్టో కరెన్సీ , ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఓటిపి, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ లను నమ్మి మోసపోకూడదు,మరియు సులభంగా డబ్బులు వస్తాయని నమ్మి ఎటువంటి ఆన్లైన్ యాప్స్ లో డబ్బులు ఇన్వెస్ట్మెంట్ చేయకూడదు మరియు సైబర్ మోసా లకు గురవకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

# సమాజ సేవలో యువత ముందు ఉండాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- బోస్ ఫెలోషిప్ వాలంటీర్లకు ప్రత్యేక అభినందనలు
- ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు కృషి
- యంగ్ ఓరిటర్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్





**.పెద్దపల్లి, మార్చి - 27 (నినాదం న్యూస్):**సమాజ సేవలో యువత ముందు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు చేపట్టిన యంగ్ ఓరిటర్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రతి విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు.సామాజిక ఆర్థిక కారణాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కొంతమేర తల్లిదండ్రులు పిల్లల చదువులపై అధికంగా శ్రద్ధ పెట్టలేక పోవచ్చుని,ఈ కారణంగా విద్యార్థులు వెనుకంజలో ఉండకుండా సంబంధిత గ్రామాల యువత ముందుకు వచ్చి ఆ విద్యార్థులకు మెరుగైన విద్య అందేందుకు స్వచ్ఛందంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. బోస్ ఫెలోషిప్ కార్యక్రమం క్రింద 8 నెలల నుంచి వాలంటీర్లుగా పనిచేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లాలో ఎంపిక చేసిన 30 ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రాథమిక తరగతి విద్యార్థులకు వివిధ ఆక్టివిటీస్ ద్వారా విద్యాబోధన చేయడం కలెక్టర్ అభినందించారు. యంగ్ ఓరెటర్ అనే కార్యక్రమానికి ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థు లకు ఆంగ్లం మాట్లాడేందుకు వారికి ఇంగ్లీష్ స్కిన్ అభివృద్ధి చేసేందుకు వాలంటీర్లు కృషి చేయడం ప్రశంసనీయమని అన్నారు.వాలంటీర్ల శిక్షణలో ప్రాథమిక తరగతి విద్యార్థులు ఆంగ్ల భాషలో మంచి ప్రదర్శన కనబరిచారని కలెక్టర్ తెలిపారు.డిగ్రీ చదివే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకొని దేశానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిం చాలని కలెక్టర్ సూచించారు. యువత వారి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. సమాజానికి మంచి చేసే కార్యక్రమాలను చేపట్టే యువతకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ అందించడానికి ముందు ఉంటామని కలెక్టర్ తెలిపారు.యువత మంచి మార్గంలో నడుస్తూ గొప్ప విజయాలు సాధించాలని, సమాజ శ్రేయస్సు కొరకు మరింత ఉన్నతమైన కార్యక్రమా లను నిర్వహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ప్రాథమిక తరగతి పిల్లలు నిర్వహించిన వివిధ నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి.జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, ఏం.ఎం.ఓ డాక్టర్ పీఎం షేక్,యంగ్ ఓరెటర్ విద్యార్థిని విద్యార్థులు,బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై అధికారుల చర్యలు శూన్యం

- రూ.2కోట్ల ప్రభుత్వ ధనం లూటీ
- అధికారుల అండదండలతోనే మట్టిదందా
- గత ఎమ్మెల్యే అవినీతి పై తొడగొట్టినవారికీ హస్తం
- అక్రమార్కులను జైలు ఊచలు లెక్కపెట్టిస్తా
- బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్ రెడ్డి




**.పెద్దపల్లి మార్చి 27 నినాదం :** జిల్లాలో కొనసాగుతున్న అక్రమ మట్టిదందాపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గొట్టేముక్కల మాట్లాడుతూ,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావుతో పాటు ప్రభుత్వ అధికారి గిర్దావరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ఆరుగురు ఇటుకబట్టీల యజమానులు మైనింగ్ శాఖ నుండి అనుమతి పొందిన దానికంటే ఎక్కువ మొత్తంలో మట్టి తవ్వకాలు జరుపుతున్నా,విషయం వెలుగులోకి రావడంతో కొన్ని రోజులు నిలిపివేసినట్లు చేసిన అధికారులు, మళ్ళీ అనుమతులు ఎలా ఇస్తారని గొట్టుముక్కల సురేష్ రెడ్డి ప్రశ్నించారు.ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇచ్చిన నివేధిక ప్రకారం 70 వేల మెట్రిక్ టన్నులకు గానూ లక్షా 65 వేల 5 వందల పది మెట్రిక్ టన్నుల మట్టిని తవ్వుకున్నారని పేర్కొన్నారు. దీనిపై ఒక్కో కంపినీ కి రూ.38 లక్షల 56 వేల 3 వందల ఇరవై తొమ్మిది జరిమానా విధించారని వివరించారు. జరిమానా చెల్లించకుండానే ఇటుకబట్టీల యాజమాన్యం మట్టిని తరలించడంపై సురేష్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమంగా తరలిస్తున్న మట్టి వాహనాలను వదిలిపెట్టాలని, గిర్దావరు సిబ్బందిని ఆదేశిస్తున్న ఆడియో లీకయ్యింది.ఆడియో సంభాషణను సురేష్ రెడ్డి విలేకరుల ముందు ప్రదర్శించారు.ఎవరి అండ చూసుకొని గిర్దావరు వాహనాలను వదిలిపెట్టమని ఆదేశిస్తున్నారో తెలపాలన్నారు.గత ప్రభుత్వంలోని మాజీ ఎమ్మెల్యే అక్రమంగా ఇసుక, మట్టి దందా చేస్తూ రూ.కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నాడని, తాను గెలిచిన వెంటనే జైలుకు పంపిస్తా అంటూ తొడగొట్టిన ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రజలకు ఏం సమాదానం చెబుతారని నిలదీశారు. రూ.2 కోట్ల స్కాములో ఎమ్మెల్యేకు హస్తం ఉందని గొట్టిముక్కల ఆరోపించారు.గత మూడేళ్ళుగా ఇసుక,మట్టి తవ్వకాలపై న్యాయస్థానాల్లో అలుపెరుగని పోరాటం చేస్తున్నానని, ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్ కేసులో విజయం సాధించానని తెలిపిన ఆయన,అక్రమార్కులను వదిలిపెట్టబోనని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.ఇటుకబట్టీల యజమానులకు వేసిన జరిమానాను ప్రభుత్వ ఖజానాలో జమచేయాలని డిమాండ్ చేశారు.కలెక్టరు,సంభందిత అధికారులు సత్వరమే స్పందించాలని సురేష్ రెడ్డి కోరారు.

## చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 27 (నినాదం న్యూస్):** విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఆ ల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్ లో గురువారం వార్షికోత్సవ కార్యక్రమంకు ముఖ్య అతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. స్కూల్లో ప్రతి వేసవి కాలంలో విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా క్రీడల్లో 15 రోజులపాటు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 27(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో గురువారం కొలవార్ సంక్షేమ సంఘం భవనంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు చిత్రపటానికి ఆ సంఘం నాయకులు పాలాభిశేకం చేశారు. బుధవారం రోజున జరిగిన అసెంబ్లీ లో మన్నేర్ వార్ అలియాస్ కొలవార్ ల పీవీటీజీ సమస్య గురించి ప్రస్థావించారన్నారు. తమ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఎమ్మెల్యే కు కొలవార్ నాయకుల తరుపున పాలాభిశేకం చేసినట్లు ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొలవార్ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సొల్లా బాపు, జిల్లా ప్రచార కార్యదర్శి బండి బాపురావ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దద్దీ చిలుకయ్య, కౌటాల మండల గౌరవ అధ్యక్షులు బిమిడి సత్తయ్య, మండల ఉపాధ్యక్షులు నాయిని సిద్దయ్య, కౌటాల యువజన అధ్యక్షులు పూజారి సుగుణాకర్, యువజన కార్యవర్గ సభ్యులు ఆత్రం రవి, మండల నాయకులు టెకం వెంకటేష్, మండల యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతే గానీ పట్టించుకోరా

- సింగరేణి అధికారుల నిర్లక్ష్యం
- ధర్నా నిర్వహించిన రాజాపూర్ గ్రామస్తులు




**మంథని మార్చి 27( నినాదం న్యూస్):**
ప్రాణాలు పోతే గానీ పట్టించుకోరా అని రాజాపూర్ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సింగరేణి ఆర్ జీ 3 ఒసిపి 2 ఉపరితల గని తీవ్రమైన బ్లాస్టింగ్ కారణాలవల్ల రాజాపూర్ గ్రామం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న మాట తెలిసిందే.. బుదవారం ఓసిపి లో బ్లాస్టింగ్ తీవ్రత మూలంగా గనిలో నుండి పెద్ద పెద్ద బండరాళ్లు రాజాపూర్ గ్రామంలోని ఇండ్లపై పడడమే కాకుండా ఇంటి ముందు నిలుచున్న ఒక మహిళకు గాయం అయింది.దీన్ని తెలుసుకున్న గ్రామ నాయకులు, ప్రజలు కోపోద్రికులై ఒక్కసారిగా అందరూ కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామ ప్రజలు బతికి బట్ట కట్టే పరిస్థితి లేదన్నారు. సంస్థలు లాభాలానే పరమావధిగా భావించే సింగరేణి నిర్లక్ష్యపు అధికారుల మూలంగా రాజాపూర్ ప్రజలు మరణించే పరిస్థితి దాపరించిందన్నారు. ఒకవేళ అలా కాని పక్షంలో రాజాపూర్ గ్రామాన్ని పూర్తిస్థాయిలో నిర్వాసిత గ్రామంగా ప్రకటించి రాజాపూర్ ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. అలా కాని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. సంస్థ లాభాల మిద ఉన్న ప్రేమ ప్రజల ప్రాణాలపై లేకపోవడం శోషనీయమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తమ గ్రామ ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ నాయకులు మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కార్డెన్ సెర్చ్



**చెన్నూరు, మార్చి 27(నినాదం న్యూస్) :**
శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహిస్తున్నామని చెన్నూరు పట్టణ సిఐ దేవేందర్ రావు పేర్కొన్నారు. గురువారం చెన్నూర్ మండలం పొక్కూర్ గ్రామం లో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు తనిఖీలో 500 లీటర్ల బెల్లం పానకం, 6 లీటర్ల గుడుంబా, 30 కిలోల బెల్లం,సరైన ధ్రువపత్రాలు లేని 50 బైకులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ దేవేందర్ రావు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. యువత గంజాయి జూదం చెడు వ్యాసానాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు ఈ కాటన్ సెర్చ్ లో ఎస్ఐ లు సుబ్బారావు వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపిన పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్



**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 27,నినాదం న్యూస్:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన విశ్వవిద్యా లయకు అనుబంధంగా యూనివర్శిటీ లా కాలేజీ, యూని వర్సిటీ ఇంజనీరింగ్ మరియు సాంకేతిక కళాశాల అను మతి ఏర్పాటుకు సంబంధిత జీ..వో 18,19 విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గారికి, యూనివర్సిటీకి లా కళాశాలకు 23 కోట్లు, మొదటి సంవత్సరం 60 సీట్లుతో, ఇంజనీరింగ్ కళాశాలకు 44 కోట్లు, ఒక్కో బ్యాచ్ లో 60 సీట్లు మంజూరు కి కృషి చేసిన ఉమ్మడి జిల్లా మంత్రి ఐ.టి. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి, బి.సి, రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ కి, రామగుండం శాసన సభ్యుడు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కి యువజన కాంగ్రెస్ పెద్దపలి శాఖ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఆనాడు 2008లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాకు యూనివర్శిటీ కోసం 200 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం కృషి చేసింది అని బిఆర్ఎస్ పార్టీ అధికారంలో వున్న 10 సంవత్సరాలు రాష్ట్రంలో వున్న యూనివర్శిటీలను నిర్వీర్యం చేసి ఒక వైస్ ఛాన్సలర్లను నియమించలేదు. విద్యా వ్యవస్థకు తీరని నష్టం చేసిందని, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని యూనివర్శిటీకు వి. సి లను, నిధులను నియమాకలు చేసింది అని మాది ప్రజా ప్రభుత్వ నిర్ణయం అని ఈ సందర్భంగా తెలియజేసారు, కార్యక్రమాలో కుదుపాక నిఖిల్, రాజ్ కుమార్, ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ కాలనీలో పోచమ్మ బోనాలు




**సుల్తానాబాద్, మార్చి 27(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ అంబే ద్కర్ కాల నీలో గురువారంపోచమ్మ బోనాలు అం గరంగ వైభవంగా నిర్వహించారు. ఇంటికో బోనం తో భారీ ర్యాలీగా అమ్మ వారి తావుకు వెళ్లి పూ జలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో నై వేద్యాన్ని సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొం దారు. ఈ సందర్భంగా పోచమ్మ దయవల్ల ప్రజ లందరూ సుభిక్షంగా ఉండాలని సుఖ సంతోషా లతో పాడి పంటలతో వర్ధిల్లాలని అమ్మ వారిని వేడుకున్నారు. గాలిపెల్లి రాజ మల్లు ,కల్లెపల్లి శంకర్, దేవేందర్,చంద్రయ్య, శం కర్, నంబయ్య, ఓదెలు,శంకర్, రాజేందర్, దుర్గ స్వామి, శ్రీనివాస్, ప్రభాకర్, అనిల్, రవి, మహేం దర్, దేవేందర్, సునీల్, రవి,అంజయ్య,మల్లయ్య మహిళలు పాల్గొన్నారు.

# నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం

- **ఆపరేషన్ చేయించి ఆదుకున్న మెట్‌పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు**
- **అన్ని ఆసుపత్రిలో బాలికకు శస్త్ర చికిత్స**





**హైదరాబాద్, మార్చి 27 (నినాదం న్యూస్):** మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఇప్పటికే ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్సరాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బీ. భవ్యశ్రీ అను బాలిక రాధా ధర్మరాజుల కుమార్తె. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమనించి తమకు చెందిన హైదరాబాదులోని కొంపల్లిలో గల అన్ని ఉమెన్స్ ఆసుపత్రిలో అడ్మిషన్ ఇప్పించి చికిస్త ప్రారంభించారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చాతిలో ఏర్పడిన కణతి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు వివరించి ఆపరేషన్ చేయాలని సూచించారు. తల్లిదండ్రుల అనుమతి మేరకు ఆపరేషన్ ను విజయ వంతంగా పూర్తి చేసి చాతిలో పేరుకుపోయిన కణతిని తొలగించారు. ఈ ఆపరేషన్ కు బయట ఆసుపత్రుల్లో సుమారు రూ. 80 వేల వరకు ఖర్చు అవుతుండగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఆసుపత్రి నిర్వాహకులు మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ను ఉచితంగానే చేశారు. బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహించిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చిట్నేని హేమా రెడ్డి రఘులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఉచిత ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన సందర్భంగా మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్ర మాలను నిరంతరం కొనసా గించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# త్వరలో నేరెడ్‌మెట్ డివిజన్‌లో పర్యటిస్తా

- **మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్**

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి27,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నేరెడ్ మెట్ డివిజన్ అమ్ముగూడ శక్తి నగర్ లో ఉన్న నర్సింహ సరస్వతి ఆశ్రమంలో సుదర్శన హోమం లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బీజేపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి త్వరలో డివిజన్‌లో పర్యాటించి పెండింగ్‌లో ఉన్న పనులు ప్రజా సమస్యలపై పర్యటిస్తాను అని ఎంపీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెవైఎం భాను ప్రకాష్, మహిపాల్ రెడ్డి అధ్యక్షుడు ఆదిత్య, సత్యనారాయణ, అకారం సాయి, సుధాకర్, శర్మ, పరాస్ జైన్, ఆల్బర్ట్ ఇతరులు హాజరయ్యారు

## ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయండి..

- **సీఎంని కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**గోదావరిఖని మార్చి 27 (నినాదం న్యూస్):** అసెంబ్లీ సమావేశాల చివరి రోజు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ పరిశ్రమ ఏర్పాటు గురించి ప్రస్తావించారు. ఎప్పుడో నిజాం కాలంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సారథ్యంలో 62 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ను రామగుండంలో నిర్మించిందన్నారు.గత ప్రభుత్వం హయాంలో 1/800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం అది కాకుండా యాదాద్రి కి తరలించడం విడ్డూరంగా ఉందన్నారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభం నుంచే రామగుండంలో 1/800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నామన్నారు.ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మిస్తామని ఎనౌన్స్ చేశారన్నారు.అయితే నేరుగా రామగుండంకు వచ్చినప్పుడు కూడా 8/100 త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. వెంటనే ప్లాంట్ ఏర్పాటుకు తగిన సన్నాహాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ ను రెగ్యులర్ చేయాలని కోరారు.

# మత సామరస్యానికి.. సోదర భావానికి ప్రతీక రంజాన్

- **ముస్లిమ్ మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు**





**సుల్తానాబాద్, మార్చి 27 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్క రించుకుని గురువారం ముస్లిం సోదరులకు ఎ మ్మెల్యే శ్రీ చింత కుంట విజయ రమణరావు ఆధ్వ ర్యంలో అధికారిక ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు .తెలంగాణ శాసన సభ సమావేశాల సందర్భంగా హైదరాబాద్ లో ఉన్నందున ఎమ్మెల్యే ఇట్టి కార్య క్రమానికి హాజరు కాలేకపోయానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యా నికి, సోదర భావానికి ప్రతీక రంజాన్ అని ఎమ్మె ల్యే కొనియా డారు. ముస్లిం మైనారిటీల సంక్షేమా నికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మ సీదుల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జ రుగుతుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వేణు, గ్రంథాలయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్, స్థానిక తహసీల్దార్ రామచంద్రరావు, ఎంపీడీవో దివ్యదర్శనరావు, ము న్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు సా యిరి మహేందర్, చిలుక సతీష్, పెద్దన్న, పన్నాల రాములు, టీ కే ప్రభాకర్, అమ్మిరి శెట్టి రాజలింగు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# విక్రమ్ సినిమాకు ప్రమోషన్ నిల్

## - ఆశాజనకంగా లేని కలెక్షన్లు



చియాన్ విక్రమ్ తమిళ హీరో అయిన తెలుగులోను ఆయనకి విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. విక్రమ్ సినిమాలని ప్రేక్షకులు ఎంతో ఆదరిస్తుంటారు. అయితే అపరిచితుడు తరువాత మళ్లీ విక్రమ్ ఆ రేంజ్ సక్సెస్ చూడలేకపోతోన్నాడు. ఇటీవల విక్రమ్ చేసిన ప్రయోగాలన్నీ కూడా విఫలం అయ్యాయి. తంగలాన్ అంటూ విచిత్ర ప్రయోగం చేసి చాలా కష్టపడ్డాడు. కాని ఆ సినిమాకి రావల్సినంత గుర్తింపు రాలేదు, మూవీ కూడా సక్సెస్ కాలేదు. అయితే తాజాగా విక్రమ్ హీరోగా అరుణ్ కుమార్ వీర ధీర శూరన్ అనే చిత్రాన్ని తెరకెక్కించారు. తెలుగులో వీర ధీర శూర అనే టైటిల్‌తో వచ్చింది. అయితే ఈ రోజు ఉదయం థియేటర్లలో విడుదల కావలసిన ఈ సినిమాకు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విడుదలపై మధ్యంతర నిషేధం విధించడంతో ఉదయం 9 గంటలకు పడాల్సిన షోలు అన్నీ క్యాన్సిల్ అయ్యాయి. 'వీర ధీర శూర పార్ట్ 2' చిత్రాన్ని హెచ్.ఆర్ పిక్చర్స్ పతాకం మీద రియా శిబు ప్రొడ్యూస్ చేయగా, ఈ మూవీ రిలీజ్ మీద స్టే కోరుతూ ముంబైకు చెందిన ప్రొడక్షన్ కంపెనీ బీ4యు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. చిత్ర నిర్మాణ సంస్థ తమకు శాటిలైట్ హక్కులను విక్రయించిందని, అయితే ఒప్పందం ప్రకారం విడుదలకు ముందు సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ (ఓటిటి) హక్కులను విక్రయించకూడదు. కాని దానిని ఉల్లంఘిస్తూ నిర్మాత డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ అమ్మేశారని తమ పిటిషన్ లో పేర్కొంది.దీంతో మూవీ రిలీజ్ మీద మధ్యంతర నిషేదం విధించింది. పివిఆర్, ఐనాక్స్ వంటి మల్టీప్లెక్స్ స్క్రీన్లలో ఉదయం 9 గంటలకు షెడ్యూల్ చేసిన షోలు అన్నిటినీ క్యాన్సిల్ చేశారు. ఓవర్సీస్‌లో షోలు కూడా పడాల్సి ఉంది. కానీ అక్కడ షోలు క్యాన్సిల్ అయ్యాయ్ అని సమాచారం. గురువారం వీరధీరశూర పార్ట్ 2 రిలీజ్ కాగా, బుకింగ్స్ ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. ప్రమోషన్లు కూడా అంతగా జరగలేదు. ఒక రోజు విక్రమ్ టీమ్ వచ్చి మీడియాని కలిసి, ప్రెస్ మీట్ పెట్టి ఇంటర్వ్యూలు ఇచ్చి వెళ్లిపోయారు. తమిళంలో కూడా బుకింగ్స్ అంతగా ఏమి లేవు. వీర ధీర శూర సినిమా వస్తున్నట్టుగా మాకు తెలీదే అంటూ కొంత మంది సెటైర్లు కూడా వేస్తున్నారు. అసలు విక్రమ్ మూవీకి ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చింది.

## రామ్‌చరణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన సాయిధరమ్‌తేజ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నేడు తన 40వ పుట్టినరోజుని జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సినీ ప్రముఖులంతా సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి చరణ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపగా.. తాజాగా సాయిధరమ్ తేజ్ చరణ్‌కి స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపాడు. 'నీ బండ బావమరిది, బండ ప్రేమ తప్ప ఏమి ఇవ్వగలుగుతాడు.. తీసుకో బావ నా ఈ బండ ప్రేమను' అంటూ ఎక్స్ వేదికగా తన బావ చరణ్‌కి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపాడు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# వరుస సినిమాలతో హిట్ కొట్టేస్తున్న రష్మిక



- **ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు**
- **ఆమె కారు ఖరీదే రూ. 2 కోట్లు**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. ప్రస్తుతం వరల్డ్ వైడ్ మారుమోగుతున్న పేరు. యానిమల్, పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇటీవలే ఛావా సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో గత రెండేళ్లలో మూడు పాన్ ఇండియా చిత్రాలకు ఏకంగా రూ.3 వేల కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాదు.. ప్రస్తుతం తెలుగుతోపాటు హిందీలోనూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది ఈ అమ్మడు. ఇటీవలే సికందర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నటించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల పోర్బ్స్ నివేదిక రష్మిక సంపాదనను బయటపెట్టింది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. రష్మిక ఆస్తులు రూ.66 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. అలాగే ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు వసూలు చేస్తుందట. ఇదిలా ఉంటే.. సాధారణంగా సినీరంగంలో హీరోహీరోయిన్స్ ఖరీదైన స్వాంకీ కార్లలో దిగడం కొందరు బాలీవుడ్ స్టార్లకు సాధ్యం అని భావిస్తాం.. తాజాగా నేషనల్ క్రష్ సైతం ఖరీదైన కారుకు ఓనర్ అయ్యింది. ఇటీవలే ఆమె మెర్సిడెస్ బెంజ్ ఎస్ 450ని కొనుగోలు చేసింది. ఈ కారు ధర దాదాపు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని టాక్. నిజానికి సినీతారలకు ఆటోమొబైల్స్ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. చాలా మంది తారలు రోల్స్ రాయిస్, లంబోర్గినీ, మే బ్యాక్ వంటి ఖరీదైన కార్లలో సందడి చేస్తుంటారు. ఇక ఇప్పుడు రష్మిక సైతం లగ్జరీ కారులో షికారు చేస్తూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం రష్మిక గ్యారేజీలో 5 రకాల లగ్జరీ బ్రాండ్ కార్లు ఉన్నాయి. ఈ కార్ల కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది.



# గేర్ మార్చేసిన ధన్య బాలకృష్ణ

ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహా య నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళుతోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది తాజాగా దాన్యబాలకృష్ణ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధన్య బాలకృష్ణ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ ను మించిన అందం మీది అంటూ కుర్రాళ్ళు కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741